

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 27, జూలై 2025 16 పేజీలు


2 లో..

నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులకు జలకళ సంతరించుకుంది. భూగర్భ నీటిమట్టం పెరిగింది. భూమిలో తేమ శాతం కూడా పెరిగింది. రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. దుక్కులు దున్ని కరిగట్లు చేశారు. నాట్లు వేసేందుకు నారుమళ్లు సిద్ధంగా ఉన్నాయి. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలు కూడా వేశారు. వర్షాలకు వచ్చిన వరదలతో వ్యవసాయ భూములు నీటితో మునిగిపోయాయి. తిరిగి భూములను దున్ని కరిగట్లు చేసి వెదజల్లే పద్ధతిలో విత్తనాలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభం చేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ రైతులకు కాంప్లెక్స్ ఎరువులు భారంగా పరిణమించింది.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

# ఎరువు భారం



- పెరిగిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు

పెరిగిన ధరలతో పెరుగుతున్న పెట్టుబడి

పంటల సాగు ప్రణాళిక ఖరారు

ఊపందుకున్న వానాకాలం వ్యవసాయ పనులు

ఎరువుల కొరత లేకుండా చర్యలు

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..


**వ్యాధుల చికిత్సకు సరిపడ మందులను నిల్వ చేసుకోవాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు**



2వ పేజీలో...

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సూచించారు. రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బండారుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల చికిత్సకు సరిప డే మందులను నిల్వ ఉండేటట్లు చూసుకోవాలన్నారు.

## వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు



16వ పేజీలో...

వచ్చేనెల 15లోగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి

అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు తక్షణమే ఐదు లక్షలు

రూ.417 లక్షల కోట్లతో వరంగల్‌లో అండర్ డ్రైనేజీ

ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.




# రైతులకు భారమైన ఎరువు

## పెరిగిన ధరలతో పెరుగుతున్న పెట్టుబడి

## పంటల సాగు ప్రణాళిక ఖరారు

## ఊపందుకున్న వానాకాలం వ్యవసాయ పనులు

## ఎరువుల కొరత లేకుండా చర్యలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. చెరువులకు జలకళ సంతరించుకుంది. భూగర్భ నీటిమట్టం పెరిగింది. భూమిలో తేమ శాతం కూడా పెరిగింది. రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మురం చేశారు. దుక్కులు దున్ని కరిగట్లు చేశారు. నాట్లు వేసేందుకు నారుమళ్లు సిద్ధంగా ఉన్నాయి. కొందరు రైతులు వెదజల్లే పద్ధతిలో విత్తనాలు కూడా వేశారు. వర్షాలకు వచ్చిన వరదలతో వ్యవసాయ భూములు నీటితో మునిగిపోయాయి. తిరిగి భూములను దున్ని కరిగట్టు చేసి వెదజల్లే పద్ధతిలో విత్తనాలను వేసేందుకు సిద్ధమవుతున్నారు. వానకాలం వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ రైతులకు కాంప్లెక్స్ ఎరువులు భారంగా పరిణమించింది. అంతర్జాతీయ మార్కెట్లో ఫాస్ఫరస్, పొటాష్ ధరల పెరుగుదల తో కంపెనీలు కాంప్లెక్స్ ఎరువుల ధరలను ఈ సంవత్సరం కూడా పెంచాయి. ఎరువుల రకాన్ని బట్టి బస్తాకు గరిష్టంగా 150 రూపాయల వరకు పెరగడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులపై అదనపు భారం పడింది. ఒక విధంగా చెప్పాలంటే కోట్లలో భారం పడినట్లుగా చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలో వానాకాలం సాగు ప్రణాళిక ఖరారైంది. ఎరువుల భారం రైతులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయనుంది. వ్యవసాయ శాఖ అధికారులు రూపొందించిన అంచనా ప్రకారము వరి సాగు చేసేలా ప్రణాళిక రూపొందించారు. వీటితోపాటు పత్తి, కంది, వేరుశనగ, మొక్కజొన్న, మిర్చి, చెరకు, ఆయిల్ ఫామ్ తో పాటు పండ్లు, కూరగాయలు కూడా సాగు చేసే ఎకరాలను ప్రణాళికలో పొందుపరిచారు. రైతులు డిఏపి, యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వినియోగిస్తున్నారు. యూరియా పైనే కేంద్ర ప్రభుత్వం నియంత్రణ ఉంది. కాంప్లెక్స్ ఎరువుల లో రాయితీ లేకపోవడంతో ఆయా కంపెనీలు తయారీ ఖర్చు ఆధారంగా ధరలు నిర్ణయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులకు సంబంధించి 202013 రకం గత సంవత్సరం 1300 రూపాయలు ఉండగా ఈ సంవత్సరం 1350 కి పెరిగింది. 1435 14 గత సంవత్సరం 1650 రూపాయలు కాగా ఈ సంవత్సరం 1800 రూపాయలకు పెరిగింది. 102626 గత సంవత్సరం 1570 రూపాయలు కాగా ఈ సంవత్సరం 1720 రూపాయలకు పెరిగింది. యూరియా 45 కిలోల బస్తా తయారీకి 1614 రూపాయలు ఖర్చు కాగా కేంద్రం బస్తాకు రూ. 1357.50 రాయితీ భరించి రైతులకు రు 266.50 కు అందిస్తుంది. కాంప్లెక్స్ ఎరువుల తయారీలో పొటాష్, ఫాస్ఫరస్ దేశీయంగా లభించక విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో బస్తాకు 50 రూపాయల నుంచి 150 రూపాయల వరకు పెరిగింది. ఈ క్రమంలో రైతులపై భారం పడనుంది. ప్రభుత్వ మాత్రం రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచామని ప్రకటించినప్పటికీ ధరలు పెరగడంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. సేంద్రియ ఎరువులు వాడాలని వ్యవసాయ శాఖ అధికారులు కూడా సూచిస్తున్నారు. దీంతో అధిక దిగుబడి సాధించవచ్చు అని పేర్కొంటున్నారు. రైతులకు గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు సేంద్రియ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ చైతన్య పరుస్తున్నారు. వర్షాలు బాగా కురుస్తుండడంతో వ్యవసాయ శాఖ అధికారులు ఖరారు చేసిన ప్రణాళిక కంటే ఎక్కువ ఎకరాలలో వరి సాగు చేసే అవకాశం ఉంది. యూరియా కూడా అనుకున్న దానికంటే ఎక్కువగానే ఉపయోగించవచ్చు. ఇప్పటికే యూరియా లైసెన్సుడు ఎరువుల షాపులలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో కూడా రైతులు తీసుకుంటున్నారు. యూరియా సరిపడా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు ఉన్నతాధికారులను వేడుకుంటున్న ఫలితం లేదని ఆందోళనలు సైతం చేస్తున్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

## వ్యాధుల చికిత్సకు సరిపడ మందులను నిల్వ చేసుకోవాలి..

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త : రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సూచించారు. రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బండారుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల చికిత్సకు సరిపడే మందులను నిల్వ ఉండేటట్లు చూసుకోవాలని, జ్వరంతో బాధపడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా, డెంగ్యూ ఆర్డిటి టెస్టులతో పాటు రక్త పూత నమూనాలను కూడా తీసుకొని పరీక్షించాలని, నీటి నిల్వలలో దోమల లార్వాను గుర్తించి ఆ నీటిని తొలగించాలని, నీటినిలువలపై మూతలు పెట్టుకోవాలని ఇంటి సందర్శన గావించినప్పుడు ఆ ఇంటి యజమానికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు హై రిస్క్‌గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టిని సారించి, గృహ సందర్శన గావించి, గర్భిణీ స్త్రీలకూ పోషక ఆహార ప్రాముఖ్యతను, ఐరన్ మాత్రలను వాడేటట్లు అవగాహన కలిగించాలని, ఏ. యన్. సి క్లినిక్లను నిర్వహించి వారికి బిపి,బరువు, హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించి, సాధారణ ప్రసవాలవల్ల కలిగే లాభాలను,సిజేరియన్ ఆపరేషన్ వల్ల కలిగే నష్టాలను,తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని తెలిపారు. అటు తరువాత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి సరియైన కాలంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను ఇప్పించి , పిల్లలను ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దే ముఖ్యమైన బాధ్యత ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలదే అని, టీకాలు వేసిన పిమ్మట వాటి వివరాలను ఎంసిఎచ్ పోర్టల్ లో నమోదు చేయాలని సిబ్బందికి చెప్పారు. కార్యక్రమంలో డెమో సంపత్, ఎంసిహెచ్ సూపర్వైజర్ సురేష్ బాబు,ఆరోగ్య కార్యకర్తలు సత్యనారా యణమ్మ, ఉష, ఆశాకార్యకర్త మంజుల పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ డైరెక్టర్ డా. అమర్ సింగ్

ఖమ్మం జూలై26, ప్రభాత వార్త: పి.హెచ్.సి.లలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్ సిబ్బందికి జిల్లాలో వర్షాకాలం, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారించాల్సిన చర్యలపట్ల రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డా. అమర్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అనేక సలహాలు, సూచనలు, కీటక జనిత వ్యాధుల పట్ల నివారణ చర్యలను వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, మురికినీటి కాలువలు, గుంటలు, మోరీలతో



పాటు మంచినీటి ఆవాసాలలో కూడా దోమలు పెరిగి వ్యాధిల్ని కలగజేస్తాయని, ముఖ్యంగా డెంగీ వ్యాధిని కల్గించే ఆడ ఏడిస్ ఈజిప్టి సాధారణంగా కృత్రిమ కంటైనర్ల లోపలి గోడలపై గుడ్లు పెడుతుంది. కంటైనర్లు నీటితో నిండినప్పుడు, దోమల లార్వా గుడ్ల నుండి పొదుగుతుందని, నాలుగు లార్వా దశలను దాటిన తర్వాత, లార్వా ప్యూపాలుగా రూపాంతరం చెందుతుందని అన్నారు. అవి కుట్టడం ద్వారా డెంగ్యూ జ్వరం లేదా డెంగ్యూ వైరస్ ఇన్ఫెక్షన్ వస్తుందన్నారు. డెంగ్యూ నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ డెంగీ వ్యాధిని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. వెంకట రమణ, డా. చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్స్ లో యస్.బీ.ఐ.టి కి జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానం

ఖమ్మం విద్యా విభాగం జూలై 26, ప్రభాత వార్త: సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనీతో యస్బిఐటి కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యస్బిఐటి విద్యార్థులకు అందించిన స్ప్రింగ్ బోర్డ్ ఆన్ లైన్ ప్లాటుఫారం లో తమ కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన జంపాల సింధు అత్యధిక సర్టిఫికెట్స్ పొంది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విద్య మొదలు కాకమునుపే అడ్మిషన్ పొందిన నాటి నుంచే ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా కోడింగ్ క్లాస్ ల ప్రాముఖ్యతపై విద్యార్ధులకు అవగాహన కల్పించడం జరిగిందని తద్వారా ఈ కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించాలనదే సద్వినియోగించుకోవాలని తమ ఉద్దేశం అని తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ తో గత సంవత్సరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి స్ప్రింగ్ బోర్డ్ ద్వారా అనేక ఇంటర్న్షిప్ లు, హ్యాకథన్ లు, సర్టిఫికేషన్స్ మరియు ఇండస్ట్రియల్ విజిట్స్ చేశామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు. తరగతి గదులలో నే కాకుండా ఇంటి వద్ద నుండి కూడా విద్యను అందించేందుకు అనేక రకాల ఆన్లైన్ ప్లాటుఫారం లను తెచ్చామని, ఐ. బీ. ఎం స్కిల్స్ బిల్డ్ కోడ్ తంత్ర, టాస్క్ మరియు ఐ. సీ .టీ. అకాడమీ వంటి జాతీయ స్థాయి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రముఖ విప్రో కంపెనీచే గుర్తింపు పొందిన కళాశాలలో యస్బిఐటి ఉండటం గర్వ కారణమని , దీని లో భాగంగా కళాశాల సిబ్బందికి కంపెనీలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో 445 పై చిలుకు ప్లేస్మెంట్ అందుకోగలిగిందని హర్షం వ్యక్తం చేశారుఈ నెలలో జాతీయ స్థాయిలో అత్యధికంగా 148 సర్టిఫికేషన్స్ పూర్తి చేసి తమ విద్యార్థిని జంపాల సింధు రెండవ స్థానంలో నిలవడం కేవలం తమ కళాశాలకే కాకుండా, ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ తెలిపారు. కాలం అన్నింటికన్నా విలువైనదని కనుక ఉన్న సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో అడ్మిషన్ పొందిన జంపాల సింధు ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎ.వి.వి. శివ ప్రసాద్, జె. రవీంద్రబాబు, వివిధ విభాగపు అధిపతులు సుప్రియా మీనన్, కె. స్వర్ణ, అమిత్ బిందాజ్ , చరణ్ సింగ్, పద్మావతి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## - సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి

కొత్తగూడెం క్రైం, జూలై 26 - ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారం కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరున్నర కిలోల గంజాయి పట్టివేత

**దొబ్బలపాడు మోడల్ స్కూల్ వద్ద మాటువేసి పట్టుకున్నట్లు వెల్లడి..**
**స్వాధీన పరుచుకున్న గంజాయి విలువ సుమారు 1లక్ష 30వేలు..**
**పట్టుబడిన వారు స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన యువకులు...**
**వివరాలు వెల్లడించిన ఎస్పై మహేందర్ కుమార్ యాదవ్**



*మహాముత్తారం, జూలై 26, (ప్రభాతవార్త)*

ఆరున్నర కిలోల గంజాయిని పట్టుకున్నట్లు మహాముత్తారం ఎస్పై మహేందర్ కుమార్ యాదవ్ తెలిపారు. ఎస్ఐ పి. మహేందర్ కుమార్ కథనం ప్రకారం..స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒడిశాకు వెళ్లి అక్కడ మారుమూల ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి దానిని కరీంనగర్, హనుమకొండ ప్రాంతాల్లో గంజాయి సేవించే యువకులకు అధిక ధరలకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుందామనే ఉద్దేశంతో ఒడిస్సా నుండి బయలుదేరి కరీంనగర్ కు వెళ్లే క్రమంలో మహాముత్తారం మండలం దొబ్బలపాడు తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలోని అలుగు వాగు బ్రిడ్జి వద్ద పక్కా సమాచారంతో ఎస్ఐ తన సిబ్బందితో పాటు వెళ్లి స్తంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన లోక హరిప్రసాద్, జనగాం అంజి కుమార్ అను ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,30,000 విలువగల ఆరున్నర కిలోల గంజాయిని స్వాధీనపరచుకొని వారి వద్ద నుండి యమహా ఎమ్ టి బైక్ను స్వాధీనపరచుకొని వారి ఇరువురిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం అరెస్టు చేసి కోర్టుకు పంపడమైనదని తెలిపారు. మండలంలో గంజాయి సేవించే యువకుల అందరి పైన వారి వారి దినచర్యలపైన పూర్తి నిఘా ఉంచబడిందని, ఈ విధంగా ఎవరైనా గంజాయిని అక్రమ రవాణా చేసిన సేవించిన వారిని గుర్తించడం కొరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేయబడిందని, కావున మండలంలోని గంజాయితో ఏ రకమైన సంబంధం ఉన్న యువకుడైన దానికి పూర్తిగా దూరంగా ఉండాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.




## కస్తూరిబాలో నైట్ వాచ్మెన్‌ను నియమించాలి

*నల్లబెల్లి, జూలై 26, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్మెన్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ గత కొంత కాలంగా స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో నైట్ వాచ్మెన్ పోస్టు ఖాళీగా ఉండడంతో ఈ గురుకుల విద్యాలయంలో చదివే విద్యార్థులకు రాత్రివేళతో పాటు పగటివేల బయటికి వెళ్లాలంటే ఎలాంటి రక్షణ లేకుండా ఉందని బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బాలికల రక్షణను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే కస్తూరాబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో నైట్ వాచ్మెన్ పోస్టును భర్తీ చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, నరేందర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యుత్ సేవలు అందించడమే లక్ష్యం

**-జిల్లా ఇంజనీరింగ్ అధికారి గౌతమ్ రెడ్డి**

*చెన్నారావుపేట, జూలై 26, (ప్రభాతవార్త)*



ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందివడమే లక్ష్యమని వరంగల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారి గౌతమ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట, విద్యుత్ సబ్‌స్టేషన్‌నందు రెండు ఫీడర్లకు కలిపి ఒక బ్రేకర్ ఉండటం వల్ల రైతులు ఇబ్బందులు పడ్డసాగారు. వారి సౌకర్యార్థం గ్రామంలో అదనపు బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు. ఏర్పాటు అనంతరం జిల్లా అధికారి మాట్లాడుతూ గృహ, వ్యవసాయ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా అందిస్తున్నామన్నారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా ఇచ్చేందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే మరమ్మత్తుల పేరుతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది సైతం తగిన భద్రత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ప్రజలు సైతం ఎలాంటి సమస్యలు తలెత్తిన విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ ఆనందం, ఎంఆర్‌సి డివిజనల్ ఇంజనీర్ జె.హర్షి, నర్సంపేట డీఈ తిరుపతి, నెక్కొండ ఏడీఈ శ్రీధర్, చెన్నారావుపేట ఏఈ జోగానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సీఎం

*బయ్యారం,జూలై26,(ప్రభాతవార్త):*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ, శంకర్‌నాయక్‌లతో కలసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ ఛైర్మన్ అంగోతు బిందు, ఐలయ్య, మురళికృష్ణ, సత్యనారాయణ, శ్రీను, సునీల్, నరేష్, వీరబాబు, శ్రీను, శోభన్, శ్రీకాంత్, లెనిన్, కీర్తి ఉదయ్, సతీష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవార్డు గ్రహీతను సన్మానించిన డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్

*నర్సంపేట, జూలై 26, (ప్రభాతవార్త)*



పట్టణంలోని జూనియర్ కాలేజ్ అభివృద్ధి చేసి, విద్యార్థుల ఎదుగుదలకు సౌకర్యం కల్పించి, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం జూనియర్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, రాష్ట్ర బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు తీసుకున్న సందర్భంగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మన్ ప్రొఫేసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యూకేషన్ ఎస్సార్ యూనివర్సిటి, వార్క్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఎలెక్ట్ 303 డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి 1984-86 విద్యార్థుల తరుపున సన్మానించారు. ఈ సందర్భంగా డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గత సెప్టెంబర్‌లో 1984- 86 జీజేసీ ఎస్ఎస్‌సీ బ్యాచ్ సభ్యులు, 1983-84 ఎస్సెస్సీ బ్యాచ్ సభ్యుల నుండి 85వేల రూపాయల విలువైన మధ్యాహ్న భోజనం సహాయం చేయడం జరిగిందని భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత సేవలందించాలని తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

*నెక్కొండ, జూలై 26, (ప్రభాతవార్త)*



నెక్కొండ మండల కేంద్రంలోని రామాలయం బీసీకాలనీలో కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు షేక్ పాషా అనారోగ్యంతో మృతిచెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శనివారం పరామర్శించి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజిపి బండి శివకుమార్, ఉపాధ్యాక్షులు పొలిశెట్టి భాను, కోశాధికారి కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఒబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్‌రెడ్డి, మహమ్మద్ ఖలీల్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, నెక్కొండ మండల మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## భూతగాదా మర్డర్ కేసులో నిందితుల అరెస్ట్

**-బావను చంపిన బావమరిది**
**-నిందితులను రిమాండ్‌కు తరలింపు**
**-వివరాలు వెల్లడించిన డిఎస్పి తిరుపతిరావు**

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*



జిల్లాలో ని కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో భూతగాదాలో ఈ నెల 23న బావను బావమరిది చంపిన కేసును పోలీసులు చేదించారు. శనివారం మ హా బూ బా బా ద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు మాట్లాడుతూ కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొనకొండ మల్లేష్ తన బావ అయిన కంకల ఉప్పలయ్య, నిందితుని సోదరి ఇద్దరు కలిసి మల్లేష్ తండ్రికి చెందిన 3.10ఎకరాల భూమిని తనకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయంలో తరచూ వారిద్దరి మధ్య గొడవలు జరుగుతూ ఉండేవి. ఈ గొడవలను దృష్టిలో ఉంచుకొని నిందితుడు మల్లేష్ అతని భార్య ఉమ ఇద్దరు కలసి ఉప్పలయ్యను హత్య చేయాలని పథకం ప్రకారం ఈ నెల 23న ఉప్పలయ్య గ్రామశివారులో గొర్రెలు మేపుటకు వెళ్లగా మధ్యాహ్నం 2గంటల సమయంలో నిందితులు తమ వెంట తెచ్చుకున్న స్టీల్ రాడ్లు, కత్తి, సలాక్‌లతో ఉప్పలయ్యను బలంగా కొట్టడంతో ఉప్పలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. ఉప్పలయ్య మరణించిన తర్వాత తమవెంట ఉన్న మారణాయుధాలను ఊరిబయట గడ్డివాములో దాచిపెట్టి వరంగల్ వైపు పారిపోయారు. శనివారం నిందితులిద్దరు ఉప్పరపల్లిలోని తమ ఇంటికి వెళ్తుండగా క్రాస్‌రోడ్ వద్ద వారిద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి బైక్, ఫొన్, స్టీల్‌రాడ్లు, కత్తి, ఇనుప సువ్వ స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నేరస్థులను సకాలంలో పట్టుకున్న రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సైలు నరేష్, కరుణాకర్, రవికిరణ్, దీపిక, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు.




# అవ్వ పెట్టదు అడుక్కోనివ్వదు

## అనే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల వ్యవహారం

## బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్

కాటారం, జూలై 26, ప్రభాతవార్త

కాటారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో పుట్ట మధు పైన చేసిన ఆరోపణలను తీవ్రంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ళ కిరణ్ మాట్లాడుతూ.. మొదటి రోజున కేటీఆర్ బర్త్ డే సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ ప్రోగ్రాం లో భాగంగా కాటారం గ్రామపంచాయతీలోని గంట జోష్ణ అనే అమ్మాయికి ఎంబిబిఎస్ చదువు గురించి పుట్ట మధు సహాయం చేస్తే దాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు అని ధ్వమెత్తారు. హైదరాబాద్ కేంద్రంగా శ్రీధర్



బాబు ఉదయం పరిమళిస్తుంది గానీ మంత్రి నియోజక వర్గంలో ఎందుకు పేద బిడ్డల మీద పరిమళిస్తలేదో చెప్పాలన్నారు. ఈమధ్య నియోజకవర్గంలో 25 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ బాబు 18 నెలాలుగా రాష్ట్రంలో మంత్రిగా ఉన్న ఈ ప్రాంత బిడ్డలకు ఒక్క రూపాయి సహాయం చేసిన దాఖలాలు లేవు అని విమర్శించారు. బిఆర్ఎస్ యూత్ నాయకులు చీమల వంశీ మాట్లాడుతూ..వార్డ్ మెంబర్ గా కూడా గెలవని నాయకులు మా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుని పట్టుకొని జడ్పిటిసి అనీ మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. వాళ్ల మాట్లాడుతున్న తీరుని చూసి స్వంత పార్టీ వాళ్లే నవ్వుకునే పరిస్థితి ఉంది అన్నారు. ఇంకోసారి మా నాయకుని పట్ల అనుచితంగా మాట్లాడితే సహించబోయేది లేదని ఘాటుగా హెచ్చరించారు. వీలైతే సహాయం చేయండి కానీ విమర్శించ వద్దని అన్నారు. యూత్ నాయకులు మానెం రాజబాబు మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచి వందల కోట్లు వెనుకేసుకున్నాడు అని మాట్లాడుతున్నటువంటి నాయకులు మరి మీ మంత్రి అతని యొక్క తండ్రి గారు 40 సంవత్సరాలు పాలించి ఎన్ని డబ్బులు వెనుకేసుకున్నారు కూడా చెప్పాలని అన్నారు. ఒకరి మీద మనం వేలెత్తి చూపుతే మిగతా నాలుగు వేల్లు కూడా మన వైపుకే చూపుతయానే అనే విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు. అవగాహన లేని మాటలతో పుట్ట మధుని విమర్శిస్తే రానున్న స్థానిక ఎలక్షన్లలో ఈ విమర్శలకు ఘాటుగా కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాధానం చెబుతారు అని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, ఉప్పు సంతోష్, చీమల వంశి, మానెం రాజబాబు, శ్రీరాముల రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మేకల, గొర్ల షెడ్లు పశువుల పాకల నిర్మాణం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

మహాముత్తారం, జూలై 26, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మేకల షెడ్లు, గొర్ల షెడ్లు, పశువుల పాకల నిర్మాణం కొరకు దరఖాస్తులు ఆహ్వానించనైనదని ఏపీఓ కుమారస్వామి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసి ఉండాలని, చిన్న, సన్నకారు రైతులు అయి ఉండాలన్నారు. వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయం గానీ లేదా మండల పరిషత్ కార్యాలయం మహాముత్తారంలో గాని సంప్రదించాలని కోరారు. వ్యక్తిగత దరఖాస్తుతో సమర్పించవలసిన పత్రములు రైతు అంగీకార పత్రం, ఉపాధి హామీ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పశు వైద్యాధికారి ధ్రువ పత్రము, గ్రామపంచాయతీ తీర్మానము, చిన్న,సన్నకారు రైతు ధ్రువపత్రం సమర్పించాలని తెలిపారు.

# మార్కెట్ కమిటీల్లో సామాజిక వర్గాలకు స్థానం కల్పించిన శ్రీధర్ బాబు, శ్రీనుబాబు లకు కృతజ్ఞతలు

## డిసీసి ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య

కాళేశ్వరం, జూలై 26, ప్రభాతవార్త



మంథని కమాన్ పూర్, కాటారం వ్యవసాయ మార్కెట్లకు సంబంధించి నూతన కమిటీలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల అన్నారం మాజీ ఎంపిటిసి, డిసీసీ ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ నియామకలలో అన్ని సామాజిక వర్గాలకు అవకాశం కల్పించిన మంత్రి శ్రీధర్ బాబుకు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

# ఆర్టీసీ బస్సు కారు ఢీ ముగ్గురికి గాయాలు

చిట్యాల, జూలై 26 ప్రభాతవార్త:

జమ్మికుంట నుండి భూపాలపల్లి కి వెళుతున్న ఆర్టీసీ బస్సుకి కారు ఢీకొని ముగ్గురికి గాయాలైన సంఘటన కొత్తపేట బస్టాండ్ వద్ద శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట నుండి టీజీ 02 ్ర 0026 నంబరు గల ఆర్టీసీ బస్సు భూపాలపల్లికి వెళ్తున్నట్లు చెప్పారు. మండలంలోని కొత్తపేట బస్టాండ్ వద్ద నలుగురు ప్రయాణికులను ఎక్కించుకొని బస్సు కదులుతున్న సమయంలో గోపాల్ పూర్ క్రాస్ నుండి ఏపీ 36 ఏ ఎక్స్ 9797 నంబర్ గల ్ద షిఫ్ట్ కారు అతివేగంగా వచ్చి బస్సు కుడివైపున బలంగా ఢీ కొట్టినట్లు చెప్పారు. ఈ సంఘటనలో బస్సులో ఉన్న ఒక వ్యక్తికి మోకాళ్ళకు గాయమైందని, కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలైనట్లు చెప్పారు. హుజురాబాద్ బస్సు డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న గోలి జనార్ధన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అజాగ్రత్తగా కారు నడిపి ఆర్టీసీ బస్సు డ్యామేజ్ కి కారణమైన నైన్ పాక హై స్కూల్ ఉపాధ్యాయులు గట్టు రఘు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# ఆరె హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ

## జిల్లా అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి

రేగొండ జూలై 26 ప్రభాతవార్త:

ఆరె కులాల హక్కుల సాధన కోసం చేపట్టిన 30 చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఆరెకుల బంధువులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ఆరెకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర్గుల ప్రముదాదేవి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి ఈ మేరకు శుక్రవారం మండలంలో పర్యటిస్తూ ఆరె బంధువులను కుటుంబ సభ్యులను కలిసి ఢిల్లీ పర్యటనకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని ల నుంచి ఆరెకుల ఓ బి సి సర్టిఫికెట్ లేక కేంద్ర రాష్ట్ర ఉద్యోగాలతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలకు నోచుకోలేక పోయామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఐఐటి, రైల్వే, విద్యా అవకాశాలను కోల్పోతున్న నేపథ్యంలో ఆరాకుల సాధన కోసం ఈనెల 30న ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ లో సాయంత్రం 4 గంటలకు.. ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తుకు.. ఓ బి సి అవగాహన



సెమినార్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమా విజయవంతం ప్రతి ఆరె కుటుంబం నుంచి ఒకరి చొప్పున వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షురాలు ప్రమదాదేవి కోరారు. ఈ కార్యక్రమానికి 28 కుల సంఘాలతో, 10 మంది పార్లమెంటు సభ్యులు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రివర్యులు డా. వీరేంద్ర కుమార్ పాల్గొంటారని, ఇది మన కులంలో ఉన్నటువంటి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే టువంటి కార్యక్రమం కాబట్టి ప్రతి ఆరే కుల సభ్యులు కుటుంబ సభ్యులు బాధ్యతతో తరలివచ్చి సమస్య సాధనకు కృషి చేయాలని కోరారు. ఓబీసీ సాధిస్తే భవిష్యత్ తరాలు ఎంతో ఉపయోగ పడుతుందని ప్రమదాదేవి కోరుతూ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. తరలివచ్చే ఆరె బంధువులు జిల్లా అధ్యక్షుడికి సమాచారం ఇచ్చి, రైల్ టికెట్స్ బుక్ చేసుకుని 30వ తేదీ మధ్యాహ్నం 12 గంటల వరకు ఢిల్లీలో ఉండేలా తరలివచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

## విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కై

# దోహదపడే విధంగా బోధించడమే ఉత్తమమైన బోధన

## మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి

మహాముత్తారం, జూలై 26, ప్రభాతవార్త

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కై దోహదపడే విధంగా బోధించడమే ఉత్తమమైన బోధనా అని మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మహాముత్తారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ములుగుపల్లి, మహాముత్తారం, మీనాజీపేట కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి మండల రవీందర్ రెడ్డిగారు మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులకు, ఆకట్టుకునే విధంగా అనువైన బోధన చేసినప్పుడే విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికై కృషి చేసినట్లు అవుతుంది అని అన్నారు. ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని, తద్వారా విద్యాభివృద్ధికి విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల నుండి



సహకారం అందుతుందని సూచించారు. కాంప్లెక్స్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి 84 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాజరై పాఠశాలల్లో గ్రంథాలయ నిర్వహణ, ఎఫ్ఎల్ ఎన్ బేస్ లైన్ టెస్ట్, కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించుటకు గాను ఉపాధ్యాయులకు బోధన నైపుణ్యత పెంపొందించుటకు కాంప్లెక్స్ సమావేశాలు దోహదపడతాయన్నారు. ఇట్టి సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామ్ సింగ్ జాటోత్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన బోధన చేయాలంటే కాలానుగుణంగా వచ్చినటువంటి మార్పులకు అనుగుణంగా ఉత్తమ బోధన మెళుకువలను రూపొందిస్తూ, తమ జ్ఞానాన్ని విద్యార్థిని విద్యార్థులకు పంచాలన్నారు. ములుగు పల్లి కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..ఇక నుండి కాంప్లెక్స్ సమావేశాలు ప్రతి నెలలో ఒకసారి జరుగుతాయని, ప్రతి ఉపాధ్యాయుడు కాంప్లెక్స్ మీటింగ్ లకు హాజరు కావాలని, ఇలాంటి సమావేశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృత్యాదార బోధన సంబంధించిన అనుభవాలు పంచుకోవాలని అన్నారు. మీనాజీపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సుమలత మాట్లాడుతూ... శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ సూచించిన అజెండా అంశాలు కనుగుణంగా పని చేయుటకు ఈ కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో మండల ..రిసోర్స్ పర్సన్ లు, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# యువత దేశభక్తి, జాతీయ భావం కలిగి ఉండాలి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 26 :

కార్గిల్ విజయ దివస్ సందర్భంగా ఏవివి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్గిల్లో పాకిస్తాన్తో జరిగిన యుద్ధంలో అమరులైన జవానులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ విజయంలో కీలక పాత్ర పోషించిన జవాన్లకు వందనాలు తెలియజేస్తూ ఒక కార్యక్రమం నిర్వహించారు. దీన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ భుజంధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1999లో మేలో జరిగిన లడక్ లోని కార్గిల్ సెక్టార్లో పాకిస్తాన్ ఆర్మీ ఉగ్రవాదుల వేషంలో ఇండియాలో చొరబడి సియాచిన్ గ్లేసియార్లో నాలుగు ప్రాంతాలను కైవశం




చేసుకొని మన సైనికులపై దాడి చేసిన సందర్భంగా 537 మంది జవానులు మరణించారు మరియు సుమారు 1500 జవానులు గాయాల పాలయ్యారు. అయినా కూడా మన వీర సైనికులు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి మైనస్ సెంటీగ్రేడ్ లో ఉన్న మంచుకొండల్లో యుద్ధం చేసి పాకిస్థాన్ సైనికులను తరిమికొట్టి విజయం సాధించారు. కావున, యువత సైన్యానికి ఎప్పుడు రుణపడి ఉండాలని సైనికుల సేవలను కొని యాడారు. అలాగే ఎన్ఎస్ఎస్ అధికారి కొడిమాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నేటి విద్యార్థులలో, జాతీయత దేశభక్తి, సమాజం పట్ల ప్రేమ, మానవత్వ విలువలు తగ్గుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ తనతో పాటు దేశాన్ని సమాజాన్ని ప్రేమించాలని ముందు దేశం తర్వాతే అన్ని అనే సిద్ధాంతంతో భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని ఈ కార్గిల్ పై విజయాన్ని "విజయ దివస్ "గా భారత ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. అనంతరం విద్యార్థులచే దేశం పట్ల ,సమాజం పట్ల మరియు భారతదేశ అభివృద్ధికి పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ వి శ్రీధర్, ఎస్ సంజీవ పాల్గొన్నారు.




## కె డి సీ రాజనీతిశాస్త్రంలో రిసెర్చ్ అసిస్టెంట్స్ కు అవకాశం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 26 :

కాకతీయ గవర్నమెంటు డిగ్రీ కాలేజి (అటానమస్)లో రాజనీతి శాస్త్రంలో ఐ సీ ఎస్ ఎస్సార్, ఢిల్లీ చే ఎంపిక చేయబడిన మైనర్ రిసెర్చి ప్రాజెక్ట్ నందు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన్ హన్మకొండ యువతపై నైపుణ్య, సాంఘిక ఆర్థిక ప్రభావం" అనే అంశంపై డా. బైరెడ్డి కవిత, ప్రాజెక్ట్ డైరక్టర్ వద్ద రీసెర్చ్ అసిస్టెంట్ గా పని చేయుటకు ఆసక్తి వున్న రాజ నీతిశాస్త్రం పరిశోధక విద్యార్థులు, పరిశోధకులు, అమరైన అర్హతలు కలిగి వున్న వారు అప్లై చేయగలరని కాకతీయ గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అఫిసర్ జి శ్రీనివాస్ ఒ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఐసీఎస్ ఎస్ ఆర్, ఢిల్లీ మైనర్ రిసెర్చ్ ప్రాజెక్టు ఎంపికలో పేర్కొన్న నిబంధనల మేరకు పరిశోధనా సమాయకులుగా పని చేయవలసి వుంటుంది. ప్రాజెక్ట్ పరిధి 10 నెలలు మాత్రమే. దీని కొరకు ఐసీఎస్ ఎస్ ఆర్, ఢిల్లీ వారు పేర్కొన్న అర్హతలు అభ్యర్థులు ఖచ్చితంగా కలిగివుండాలి. పోస్ట్ గ్రాడ్యుయేషన్లో 55!! మార్కులతో పాటు నెట్/ఎంఫిల్/పిహెచ్ డి, ఏదైనా అధికారిక ప్రాజెక్టులో అనుభవం వుంటే ప్రాధాన్యత ఇవ్వబడును. అప్లై చేయుటకు ఆఖరు తేది జూలై 27 మరియు ఇంటర్వ్యూ జూలై 30నాడు వుండును. ఆసక్తి గల అభ్యర్థులు తగు సమాచారం కొరకు 9948857326 నెంబర్లో సంప్రదించగలరు.

## కె డి సి లో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమం

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూలై 26

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ నందు జాతీయ సేవా పథకం,మేరా యువభారత్ వరంగల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ కార్గిల్ ప్రాంతం పై దాడి అనేది అమానుష చర్య అని ,దాన్ని కాపాడుకోవడంలో మన సైన్యం విజయవంతమైందని వారి సేవలను కొనియాడారు. కార్య క్రమాన్ని నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులను, వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమ సమన్వయకులుగా వ్యవహ రించిన డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ,వాలంటీర్లు మరియు అధ్యాపక బృందంచే కార్గిల్ అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటించడం జరిగింది. కార్గిల్ అమర వీరులకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ అధికారి దేవీలాల్ మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజనీలత , డాక్టర్ ఇందిరా, డాక్టర్ శివ నాగ శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ,డాక్టర్ సీతారాం, డాక్టర్ సంధ్యారాణి ,డాక్టర్ గన్ సింగ్,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్ మరియు అధ్యాపక బృందం,వాలంటీర్లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది



## ఒక కెమెరా 100 మందితో సమానం

**ఏసిపి హనుమకొండ నరసింహారావు**

జులై 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శనివారం రెడ్డి కాలనీ సమ్మక్క సెంటర్లో కాలనీవాసులు ఏర్పాటుచేసిన నాలుగు సి సి కెమెరాలను ఏసిపి హనుమకొండ నరసింహారావు గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి నరసింహారావు మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చు అని, అదేవిధంగా నేరస్తులను గుర్తు పట్టడంలో కీలకపాత్ర వహిస్తుందని, ప్రతి కాలనీవాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంలో పోలీసులకు సహకరించాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మచ్చ శివకుమార్, పోలీస్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకువాలి

**హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్**

జులై 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



కమ్యూనిటీ పోలీసు కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీనగర్ కాలనీలోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ కాలనీవాసులు సి సి కెమెరాలు ఏర్పాటుకి స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు, సీ సీ కెమెరాలు ఉన్నచో నేరాలు జరగకుండా కట్టడి చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ ఎస్సై సతీష్ మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ బి కాలేజీలో విస్తృత ఉపన్యాసం

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూలై 26

స్థానిక లాల్ బహదూర్ కళాశాలలో గ్లోబల్ హెడ్ ఆర్కిటెక్చర్,ప్లాటుఫార్మ్ అండ్ డాటా నోవార్టీస్ హెల్త్ కేర్ శ్రీనివాస్ తక్కల్ చే విస్తృత ఉపన్యాసం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.అరుణా రావు తెలియ చేశారు. శ్రీనివాస్ తక్కల్, లాల్ బహదూర్ కళాశాల పూర్వ విద్యార్థి కావడం అతను అంచ లంచెలుగా ఎదిగి ఈ స్థానంలో ఉండడం కళాశాల పేరు ప్రతిష్టలను నిలబెట్టినాడని కళాశాల ఛైర్మెన్ ప్రొఫెసర్ భాగ్యనారాయణ తెలియ చేశారు. విస్తృత ఉపన్యాసకుడు శ్రీనివాస్ తక్కల్ మాట్లాడుతూ విద్యార్ధి దగత క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం విద్యను గౌరవంగా భావించినప్పుడే విద్యార్థులు తమ లక్ష్యం నెరవేర్చుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తారని తెలియ చేశారు. విద్యార్థి నిరంతరం అభ్యాసకుడుగా ఉండి క్రమశిక్షణతో విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ఈ కళాశాల నా




ఎదుగుదలకు ఎంతగానో దోహదపడిందని . తెలియ చేశారు. కళాశాల సెక్రటరీ మాట్లాడుతూ శ్రీనివాస్ తక్కల్ విద్యార్థులందరికి ఆదర్శమని అతని ఎదుగుదలను ప్రేరణగా తీసుకొని జీవితంలో విజయం సాధించాలని తెలియచేశారు. కార్యక్రమంలో కళాశాల కోశాధి కారి ఎన్. రమేష్, ఎగ్జిబిషన్ సొసైటీ మెంబర్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డా.కే.రాజేందర్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి రిటైల్ మార్కెట్ డిజిటల్ లావాదేవీలు, కృత్రిమ మేధల సమ్మేళనం

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూలై 26 :

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో "డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ ఆఫ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఆన్ గ్లోబల్ మార్కెట్స్" అనే అంశంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసిఎస్ఎస్ఆర్ ) హైదరాబాద్ వారి సహకారంతో , కళాశాల ఎకనామిక్స్ విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ఈ రోజు ముగిసింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా కేయూ ప్రొఫెసర్,సోషల్ సైన్సెస్ డీన్ బి.సురేష్ లాల్ మాట్లాడుతూ ప్రపంచంలో నేటి రిటైల్ మార్కెట్ డిజిటల్ లావాదేవీలు కృత్రిమ మేధల ప్రభావంతో నిండి ఉన్నాయనీ,కంప్యూటర్ పరిజ్ఞానంతో నిత్యావసరాలను సులువుగా తీర్చే సాధనమే కృత్రిమ మేధ అని , ఈ అంశాన్ని సదస్సు ద్వారా తెలియజేయడం ద్వారా సదస్సు విజయవంతమైందని అన్నారు.గౌరవ అతిథిగా విచ్చేసిన మెదక్ డి ఈ ఓ ఆఫీస్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ మాట్లాడుతూ పింగిళి కళాశాలలో జరుగుతున్న జాతీయ సదస్సు ద్వారా కృత్రిమ మేధ ప్రాధాన్యతను తెలియ జేయడంలో సఫలీకృతమైనదని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగం అయిన డిజిటల్ లిటరసీకి అనుగుణంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ను అధ్యయనం చేయవలసిన అవసరం ఉందనీ,ప్రపంచ వ్యాప్తంగా నేటికీ జరుగు తున్న ఆర్థిక లావాదేవీలు దీనికి నిదర్శనమని అన్నారు.సెమినార్ కన్వీనర్ డా.పి.పద్మ జాతీయ సదస్సు యొక్క ఉద్దేశ్యాన్ని, లక్ష్యాలను, ప్రాధాన్యతను తెలియజేసి రెండు రోజుల సెమినార్ రిపోర్టును అందించారు. జాతీయ సదస్సుకు 150 పరిశోధనా పత్రాలు రావడం నిజంగా గర్వించదగినదని,ఇది డిజిటల్ ఎకానమీ పై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ప్రాధాన్యతను సూచిస్తుందని అన్నా రు. సదస్సు నిర్వహణకు దిశానిర్దేశం చేసిన ప్రిన్సిపాల్ కు, సదస్సు నిర్వహణలో సహకరించిన బోధన బోధనేతర సిబ్బందికి ధన్య వాదాలు తెలియజేస్తూ గతంలో తనకు గురువై నేడు ఈ కళాశాలలో సహాధ్యాపకురాలుగా ఉన్న ఉదయశ్రీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సైగా పదోన్నతి పొందిన ఏఎస్ఐ శర్మ

ఐనవోలు,ప్రభాతవార్త




ఐనవోలు పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్నఏఎస్ శర్మ ఎస్సై గా పదోన్నతి పొందారు. 1989లో కానిస్టేబు ల్ గా నియామకమై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లో జనరల్ డ్యూటీ, రైటర్ గా అంకిత భావంతో పనిచేస్తూ అందరి ఆదరభిమానా లు చూరగొని గుర్తింపు తెచ్చు కున్నారు.ఈ మేరకు ఎస్సై గా పదోన్నతి పొందిన శర్మకి ఎస్సై పస్తం శ్రీనివాస్,సిబ్బంది అభి నందనలు తెలిపారు.

# ములుగు వార్త

# ఆర్డిటి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన

## గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఆర్డిటి డాక్టర్ రమేష్

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,సీజనల్ వ్యాధుల పట్ల గిరిజనులు, గుత్తి కొయ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ రమేష్ అన్నారు. శనివారం సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలపై, పలు గ్రామాలలో కర్లపల్లి, ముద్దులగూడెం, ఉప్పలగడ్డ వెంగళపూర్, గోనెపల్లి,లక్ష్మీదేవి పేట, బూర్గుపేట, అణుగుల తండ, వెంకటేశ్వర పల్లి గ్రామాలలో అవగాహన కల్పించి, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. గ్రామాలలో ఉన్న వారు అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించి వారికి బిపి, షుగర్, టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ



టెస్టులను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా జవహర్ నగర్ మోడల్ స్కూల్(250) విద్యార్థిని విద్యార్థులకు అలాగే కర్ల పెల్లి ఆశ్రమ పాఠశాల(450) విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల, కలుషితమైన త్రాగునీరు వల్ల వచ్చే వ్యాధుల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించామని, డాక్టర్ రమేష్ తెలిపారు. రమేష్ మాట్లాడుతూ, కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలం సీజన్ వ్యాధులలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా, దోమల వలన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు,దోమల నివారణకు కృషి చేయాలని కోరారు. దోమల వల్ల డెంగీ, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. ప్రస్తుతం కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. దోమలను నివారిస్తే వ్యాధులు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.టి.ఎల్. సంజీవ కుమార్, స్టాఫ్ నర్స్ ప్రమీల, ప్రతాప్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తెలంగాణ నుంచి తరిమికొడదాం

## డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా యువత ఉద్యమించాలి.

## డీఎస్పీ సైదులు

*గోవిందరావుపేట ప్రభాత వార్త.*





యువత భవితను ప్రశ్నార్థకం చేస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తెలంగాణ నుంచి తరిమి కొట్టే తరుణం వచ్చిందని, డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా యువత ఉద్యమించాలని డి.ఎస్.పి సైదులు పేర్కొన్నారు...శనివారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పసర నాగారం లో జరిగిన నార్కోటిక్స్ బ్యూరో అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు.విద్యార్థులకు డ్రగ్స్ తీసుకో తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలు వాటిని అక్రమంగా రవాణా చేయడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన చిక్కులపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా యువత ఉద్యమించాలన్నారు. విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ను ఎవరైనా అమ్మినా.. కొన్నా తక్షణమే అట్టి వివరాలను 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలిపితే తక్షణ చర్యలు తీసుకుంటామని అలాగే సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ మహమ్మారి వల్ల కలిగే అనర్థాలను తెలిపే పలు షార్ట్ ఫిలింలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం ఉద్యమిస్తామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాస్ తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ మొగిలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మండలంలోని పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

మండలం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ను ఆకస్మికంగా, ములుగు జిల్లా విద్యాధికారి డీ.ఈవో దురిశెట్టి చంద్రకళ తనిఖీ చేశారు. శనివారం నాడు జిల్లా విద్యాధికారి చంద్రకళ మండల నోడల్ అధికారి,సోమారెడ్డి తో కలిసి,గ్రామంలోని బాలికల పాఠశాలను సందర్శించి ఇంచార్జ్ హెడ్మాస్టర్ అన్నా మేరీ, పాఠశాలలోని వసతుల గురించి, అడిగి తెలుసుకుని, పాఠశాల రికార్డులను తనిఖీ చేసినారు.తరగతి గదులను సందర్శించి విద్యార్థుల పాఠ్యాంశంల గురించి ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అదే ఆవరణలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి హెడ్మాస్టర్ రఘురాం తో కలిసి తరగతి గదులను సందర్శించి చిన్నపిల్లలతో మాట్లాడి వారిని ఏ బి సి డి లు,అంకెలు వారితో చెప్పించి ఆనందం వ్యక్తం చేశారు.చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న రఘురాం మరియు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు రేణుక హరిత,ప్రవళిక,అశ్విని,రమేష్, విష్ణు పాల్గొన్నారు.



# మేరా యువభారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల అవగాహన సదస్సు

*ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 26:*




మండల కేంద్రంలోనిప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువభారత్ వరంగల్ వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలపై విద్యార్థులకు ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డీ ట్ ములుగు జిల్లా బాధ్యులు శ్రీ సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ డీట్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని అలాగే కేంద్ర ప్రభుత్వ వివిధ పథకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మరో ముఖ్య అతిథి అన్వేష్ చింతల మాట్లాడుతూ యువభారత్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం ఫైనాన్షియల్ లిటరసీ పై భాస్కర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వర్క్ షాప్కు హాజరైన విద్యార్థులందరికీ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. దేవీలాల్ ( సూపర్ ఇంటిటెంట్ ఆఫ్ మేరా యువభారత్ ములుగు జిల్లా ) హరికృష్ణ (ఐ సి టి ఎస్ ) ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్. వెంకటయ్య. డాక్టర్ డి నవీన్ (స్పోర్ట్స్ సెల్ ఇంచార్జ్ ), డాక్టర్ పి. జ్యోతి ( ఐక్యూఏసి కోఆర్డినేటర్), కనీస్ ఫాతిమా ( ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్) తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక భవన నిర్మాణానికి రెండు కోట్ల నిధులు మంజూరు

## మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 26:*

ఏటూర్ నాగారంలో అగ్నిమాపక భవన నిర్మాణానికి రూ“2 కోట్లు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధి ప్రదాత రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి , స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఏటూరు నాగారం మండలం పై ప్రత్యేక చొరవ చూపి ,నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ,మండల ప్రజానీకం తరఫున మంత్రి సీతక్కకుప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ముత్యాలమ్మరోడ్డుబాగుపడెదెప్పుడొ,,,,?

## పట్టించుకోని అధికార గణం

## బురదలో నుంచి వెల్లుతున్న ప్రజలు

*మేడారం ప్రభాతవార్త జూలై 26*



మండలంలోని కాటాపురం లో ముత్యాలమ్మ రోడ్డుబాగుపడెదెన్నడొ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నేడు ఆదివారం నుంచి పోచమ్మ ల పండుగను నిర్వనుంచనున్నారు. ఈరోడ్డుంతా వర్షంనీరు నిలిచి బురదగా ఉంది. రోడ్డుకు ఇరువైపుల పిచ్చిచెట్లు పెరిగి అధ్వాన్నంగా మారిందని పోచమ్మ దేవతవద్దకు మొక్కలకోసం వెల్లెభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పోచమ్మల పండుగ అయినందున బోనాలతో ఊరిలోని భక్తులు ఎవిదంగా అధ్వాన్నంగా ఉన్నసోడ్డులో పోతారని అంటున్నారు. వేసవికాలంలో రోడ్డును బాగుచేయమని గ్రామపంచాయితీ అధికారులను గ్రామస్తులు అడిగితె ఇదిగో, ఇదిగో అని కాలయాపన చేశారని ఆరోపించారు. దేవతల మొక్కుల కోసం వెల్లెరోడ్డును అధికారులు పట్టించుకోకుంటె ఏలా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజల సమస్యలను రోడ్ల అభివృద్ధిని పట్టించుకోక పోతె ఇంకా ఏసమస్యను పట్టించు కుంటారో తెలపాలని అడుగుతున్నారు. ప్రజాసమస్యలపై గ్రామసభలను నిర్వహించరు అడిగెవాల్లు లేకపోవడంతొ నిర్లక్షంగా వ్యవహరించడం ఏ మాత్రం బాలేదని అంటున్నారు. ఇప్పికైన పోచమ్మదేవత రోడ్డును ఆదివారం ఉదయం బాగుచేయించాలని కోరుతున్నారు.

# పోదేం మధుచంద్ర జన్మదిన వేడుకలు

## మండల కాంగ్రెస్ నాయకులు

*ములుగుజిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త*



భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పుత్ర రత్నం పోదేం మధు చంద్ర జన్మదిన వేడుకలు వెంకటాపురం(నగారాం) కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో నిర్మాణం చేశారన్నారు . పదవులను ఆశించకుండా పార్టీ కోసం కష్టపడ్డారన్నారు. పోదేం మధు చంద్ర అదే తరహాలో ప్రజల్లో ఉంటున్నారని తెలిపారు. వెంకటాపురం మండల కాంగ్రెస్ నాయకులు (ఎంపీటీసీ )గార్లపాటి రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుందర్రావు( మాస్టర్ ) ,మధుకూరి ప్రసాద్ ,చిట్టెం వాసు ,ఎస్సీ సెల్ డివిజన్ చైర్మన్ రావుల నాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిమల్ల దేవ ,యాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో విఫలం :సిపిఎం



*మునగాల జులై 26 ప్రభాతవార్త*

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్టంలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు అధికార దాహంతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, అధికారం చేజిక్కించుకున్న తర్వాత హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.శనివారం మాధవరం సిపిఎం పార్టీ గ్రామశాఖ సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అక్రమ సంపాదన వెలికి తీస్తామని అన్నారు. సంవత్సరంకు ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అధిక్కార లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను నేడు పూర్తిగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చి వేస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేసే వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి కంపెనీ వ్యవసాయ విధానాలు అమలు చేయాలని చూసిందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో 13 నెలల పాటు ఢిల్లీ నగరాన్ని దిగ్బంధనం చేస్తే మోడీ దిగివచ్చి వ్యవసాయ చట్టాలను అమలు చేయటం రద్దు పరిచారని అన్నారు స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర. స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు బట్టు నాగయ్య, ఆరే .రామ కృష్ణ రెడ్డి, శాఖా కార్యదర్శులు వీరబాబు, వీరస్వామి, శేఖర్ రెడ్డి, జానకి రెడ్డి నారాయణరెడ్డి, సుందరయ్య ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 డీఎస్సీలో వికలాంగులకు రేవంత్ ప్రభుత్వం అన్యాయం చేసింది



*మునగాల జులై 26 ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2024 డీఎస్సీ నియామకాల్లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు చేసిన అన్యాయాన్ని వెంటనే సవరించి స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100!! రిక్రూట్మెంట్ తో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించిన వికలాంగుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగున వికలాంగుల కు సమాజంలో వివక్షత ప్రదర్శిస్తుందని డీఎస్సీ నియామకల్లోనూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు బోధించే ఉపాధ్యాయ నియాకాల్లోనూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు బోధించే స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు 100!! రిక్రూట్మెంట్ తో డీఎస్సీ ఉద్యోగ నియమకాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వికలాంగుల పిల్లల పై ఉన్న వివక్ష కారణంగానే జనరల్ డిఎస్సి తరహాలోనే స్పెషల్ డిఎస్సీ అభ్యర్థులకు కూడా 30!! రిక్రూట్మెంట్, 70!! ప్రమోషన్లు చేపట్టేలా జీవో నెంబర్ 97ను తీసుకువచ్చి స్పెషల్ బీఈడీ చేసిన అభ్యర్థుల జీవితాలతో చెలగాట మాడిందని ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే స్పెషల్ బీఈడీ అభ్యర్థులకు చేసిన అన్యాయాన్ని సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు గోపిరెడ్డి. మదనమోహన్ రెడ్డి , కొల్లూరి .ఈదయ్య బాబు, వాక్కుడోత్. లాల్ సింగ్ ,డి .కృష్ణ ,కిషోర్ ,దుస్సా. సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతో ఉజ్వల భవిష్యత్తు



*కోదాడ, జూలై 26, ప్రభాతవార్త;*

విద్యార్థులు న్యాయ సేవల పై అవగాహన పెంచుకొని చదువుపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సయ్యద్ ఉమర్ అన్నారు. శనివారం పట్టణంలో రేస్ ఐఐటి, మెడికల్ బాలికల కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ముఖ్యంగా కళాశాలలో యువత ఏమాత్రం తప్పటడుగు వేసిన భవిష్యత్తులో జీవితం అంధకారంగా మారే అవకాశం లేకపోలేదన్నారు. చట్టాలు, ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వినియోగం, ఫోక్సో చట్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకట రెడ్డి , బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,సీనియర్ న్యాయవాది గట్ల నర్సింహారావు, టి.సీతారామరాజు, చలం ,దొడ్డ శ్రీధర్, జానీపాషా, కె.శరత్ కుమార్,ఆవుల మల్లిఖార్జున్, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, మండవ మధు, శివశంకర్ దుర్గాప్రసాద్,పారా లీగల్ వాలంటీర్లు, మండల లీగల్ సర్వీస్ సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఫ్రెషర్స్‌డే సంబరాలు



*చండూరు,26జూలై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోగల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారచు.ఈ సందర్భంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ తాను 2000-002విద్యాసంవత్సరంలో బైపిసి గ్రూప్‌లో ఈ కాలేజీలో విద్యను అభ్యసించానని, కాలేజీ విద్యతోపాటు జీవిత నైతిక విలువలను అందించిందని తెలిపారు.సమయం చాలా విలువైనదని,ఇంటర్ దశలో విద్యార్థులు శారీరకంగా,మానసికంగా అనేక మార్పులు ఎదుర్కొంట3ఆరని,ఈ సమయంలో క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారిస్తే విజయం సాధించవచ్చని తెలిపారు .ఫ్రెషర్స్‌డే సందర్భంగా విద్యార్థులు వేదికపై ఉత్సాహం నింపారు.జూయర్‌లకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ కళాత్మక ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.కార్యక్రమంలో కాలేజి కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్,ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్,ఫాదర్ మరియన్న,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక కంకర మిల్లులో బ్లాస్టింగ్ - గ్యాస్ లీక్?

*గరిడేపల్లి, జులై 26 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లోని కీత వారి గూడెం గ్రామ శివారులోని ఒక కంకర మిల్లులో పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేయడంతో గ్యాస్ లీక్ అయినట్లు సమాచారం. ఆ గ్యాస్ కీతవారిగూడెం గ్రామంలో వ్యాపించడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నట్లు తెలిసింది. చిన్నారులు, వృద్ధులు ఊపిరి పీల్చుకోవడం కష్టంగా ఉండి ఇబ్బంది పడినట్టు సమాచారం. గ్రామం మొత్తం ఒక విధమైన గ్యాస్ లాంటి వాసన వస్తుండడంతో ప్రజలంతా భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

### ...డిఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్



*చింతపల్లి,26జూలై,ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాల ప్రజలు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు.శనివారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ ప్రాథమిక ఆర్యోగ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది వివరాలు,ఓపి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులపట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. గ్రామాలలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని కోరారు.సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని,లేనియెడల శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాలలో ఎలాంటి వ్యాధులు సోకకుండా ఏఎన్ఎంలు ఎప్పటికప్పుడు పర్యటించాలని సూచించారు.ఆయన వెంట వైద్యాధికారి వంశీకృష్ణతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## బిజెపి కార్యకర్తల మరణం పార్టీకి తీరని లోటు

*చండూరు రూరల్,26జూలై,ప్రభాతవార్త:*



మండలంలోగల తుమ్మలపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు కాశమల్ల రాములు, దాసరి శ్రీనులు ఇటీవల మరణించారు.వారి కుటుంబాలను మునుగోడు నియోజకవర్గ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కాసాల జనార్థన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి క్వింటా బియ్యం చొప్పున అందించారు.వారి కుటుంబాలకు బిజెపి నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి ఆవుల అశోక్‌యాదవ్,జిల్లా నాయకులు మాధగోని నాగార్జున,తుమ్మలపల్లి గ్రామస్తులు,తదిరులు ఉన్నారు

## .ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలి

*కట్టంగూర్, జులై 26, ప్రభాతవార్త,*

ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఏలాంటి అపరాధ రుసుము లేకుండా జూలై 31 వరకు ఫీజ్ అడ్మిషన్ పొందవచ్చని కట్టంగూర్ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, సహాయ కోఆర్డినేటర్ చిన్న చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా పదో తరగతిలో నేరుగా ప్రవేశం పొందవచ్చునని, పదో తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్ పూర్తి చేయని వారు ఇంటర్ లో చేరవచ్చని పేర్కొన్నారు.

# కేయూ ఉద్యోగులకు డిప్యూటీ రిజిస్ట్రార్లుగా పదోన్నతులు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 (ప్రభాతవార్త) : బాధ్యతగా పనిచేయండి.. విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచండి, డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేద్దాం", నూతన డిప్యూటీ రిజిస్ట్రార్లకు సూచనా చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి కాకతీయ విశ్వవిద్యాలయం సహాయ రిజిస్ట్రార్లకు పదోన్నతి కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు సహాయ రిజిస్ట్రార్లకు డిప్యూటీ రిజిస్ట్రార్లుగా పదోన్నతి లభించింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు, వైస్ ఛాన్సలర్ రిజిస్ట్రార్ చేతుల మీదుగా సంబంధితులకు అందజేయబడ్డాయి. పదోన్నతి పొందినవారిలో



మహమ్మద్ హబీబుద్దిన్, యు.జి.సి. యూనిట్ సహాయ రిజిస్ట్రార్, పి. శ్రీధర్ – అడ్మినిస్ట్రేషన్ (టీచింగ్ గెజిటెడ్) విభాగం సహాయ రిజిస్ట్రార్, ఎల్. రాము–ఆడిట్ విభాగం సహాయ రిజిస్ట్రార్, డా.ఎం.నరసింహ రావు, పరీక్షల విభాగ సహాయ రిజిస్ట్రార్లు ఉన్నారు. వీరికి మూడు దశాబ్దాలకుపైగా విశ్వవిద్యాలయంలో ఉద్యోగ అనుభవం ఉంది. ప్రతి ఒక్కరూ సుమారు 10సంవత్సరాలపాటు క్లర్క్‌కమ్‌టైపిస్ట్ గా, 10 సంవత్సరాలపాటు సీనియర్ అసిస్టెంట్‌గా, 4సంవత్సరాలపాటు సూపరింటెండెంట్‌గా, అలాగే తొమ్మిది సంవత్సరాలుగా సహాయ రిజిస్ట్రార్లుగా విధులు నిర్వహించారు. పలు విభాగాల్లో, కళాశాలలలో, యూనిట్‌లలో విధులు నిర్వహించారు. వీరిని ఈ సందర్భంగా, అసోసియేషన్ బాధ్యులు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు త్వరగా పరిశీలించండి

## - స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొమురయ్య

నర్మెట, జూలై 26 (ప్రభాతవార్త) :




భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అన్నారు. తాసిల్దార్ కార్యాలయాన్ని శనివారం సందర్శించిన సందర్భంగా రికార్డులను దరఖాస్తులను పరిశీలించిన తహసిల్దార్ ఎండి మోసిన్ ముజుతాబాను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా 1151 దరఖాస్తులు అందాయని తెలిపారు. వారసత్వపు దరఖాస్తుల్లో పట్టాదారులుగా తల్లి తండ్రుల పేర్లు ఉండి పట్టాదారు పాసుపుస్తకం మరణ ధ్రువీకరణ పత్రం కుటుంబ సభ్యుల వివరాలు ఉంటేనే పరిశీలించాలని తహసిల్దార్‌కు సూచించారు. సాదాబైనామకు నోటీసులు జారీలు చేయాలని. పెండింగ్ మిషన్ డిఎస్ పెండింగ్ మిస్సింగ్ సర్వే నెంబర్లు విస్తీర్ణం సవరణలు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా ఉంటే సవరించాలని తెలిపారు. కార్యక్రమంలో డిటి వేణు, ఏఆర్ఐ సాయిబాబా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 (ప్రభాతవార్త) :



కాకతీయ విశ్వవిద్యాలయంలో 10వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో పదిరోజుల క్యాంప్‌లో మూడోరోజు కార్గిల్ విజయ్ దివస్‌ను ఘనంగా నిర్వహించినట్లు క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై తెలిపారు. కార్గిల్ ప్రపంచానికి మన ఆర్మీశక్తి తెలిపారు. ఆర్మీ ప్రతిభా వలన 1999, జూలై 26న టైగర్ హిల్స్ పై మన దేశ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ విజయం సాధించిన దినం ఈరోజు అని రామదురై తెలిపారు. లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, కెప్టెన్ డాక్టర్ పి సతీష్, కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, జై రామ్‌సింగ్, చీఫ్ ఆఫీసర్ రవీందర్, సొరస్య, అజీత్ కదం, సందీప్, సుతారి, సందీప్ పవార్,గణేష్, రాధాకృష్ణ, రాజమాణిక్యం, జీవన్, సంధ్య, కళ్యాణి, సూపర్నెంట్ అరుణ, కుమారస్వామి, సతీష్, నిక్లేష్, పాల్గొన్నారు.

# డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీధర్ కు శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 (ప్రభాతవార్త) :



కాకతీయ యూనివర్సిటీ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా పదోన్నతులు పొందిన శ్రీధర్‌కు కాంట్రాక్టు ఉద్యోగ సంఘం బాధ్యులు మొక్కను అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్ ఇతర కాంట్రాక్టర్ ధ్యాపకులు పాల్గొన్నారు.

# జనగామ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

నర్మెట, జూలై 26 (ప్రభాతవార్త) : లయన్స్‌క్లబ్ జనగామ కింగ్స్ లైన్స్ క్లబ్ జనగామ సూర్య సంయుక్తంగా నర్మెట ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు డాక్టర్ కే రంజిత్ కుమార్ లయన్ భోగ రామ్ దయాకర్ శనివారం తెలిపారు. ఉదయం తొమ్మిది నుండి నిర్వహించే వైద్య శిబిరంలో న్యూరో స్కిన్, న్యూరాలజిస్ట్, గైనకాలజిస్ట్, జనరల్ పిల్లల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు పాల్గొంట ారని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ లయన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి, లయన్ నాగంపల్లి శ్రీనివాస్, గాడిపెల్లి కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 (ప్రభాతవార్త) : కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య వివిధ కోర్సుల టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్‌కట్ల, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ జి.పద్మజ విడుదల చేశారు. డిగ్రీ బీఏ/బీకాం/బీఎస్సీ/బీబీఏ చివరి సంవత్సర (రెగ్యులర్) పరీక్షలు ఆగష్టు 22వ తేది నుంచి, రెండవ సంవత్సరం (ఎక్స్ విద్యార్థులు) పరీక్షలు ఆగష్టు 23వ తేది నుంచి, మొదటి సంవత్సరం (ఎక్స్ విద్యార్థులు) ఆగష్టు 25వ తేది నుంచి ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలలో మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయి అని వెల్లడించారు. డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ ఆగష్టు 6వ తేది నుంచి దీనికి సంబంధించిన ప్రయోగ పరీక్షలు ఆగష్టు 21వ తేది నుంచి, పీజీడీసీఏ రెండవ సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 7వ తేది నుంచి, దీనికి సంబందించిన ప్రయోగ పరీక్షలు ఆగష్టు 20వ తేదినుంచి, పీజీడీసీఏ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఆగష్టు 6వ తేది నుంచి, దీనికి సంబందించిన ప్రయోగ పరీక్షలు ఆగష్టు 21వ తేది నుంచి, డిప్లొమా ఇన్‌యోగ పరీక్షలు ఆగష్టు 6వ తేదినుంచి, లైబ్రరీ సైన్సు(ఇయర్ వైజ్‌ఎక్స్ విద్యార్థులు) పరీక్షలు ఆగష్టు 6వ తేదినుంచి ప్రారంభం అవుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చు అని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం

రఘునాథపల్లి, జూలై 26 (ప్రభాతవార్త) : రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్, పత్తేపాపూర్లోని ఆరోగ్య ఉపకేంద్రం వద్ద సామాజిక న్యాయము సాధికారత మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్ డిజబులిటీస్ సికింద్రాబాద్, భారతీయ కృత్రిమ అవయవాల సంస్థ. సంయుక్త ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వినికిడి సమస్యలు. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేశారు. చక్రాలకుర్చీలు. వినికిడి యంత్రాలు, నెక్కు బెల్టులు, నడుం 10చెట్లులు. నీక్యాప్, చేతి కర్రలు ఉచితముగా ఒక వారంలోపు ఇవ్వబడం జరుగుతుందన్నారు. ఈక్యాంపులు తరుచుగా జరుగుతాయని భారత సామాజిక న్యాయము సాధికారం మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఈ అవకాశము కల్పించినదని, ఆ సంస్థ పక్షాన డా కె.శ్రీదేవి ఈఉచిత శిబిరం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈశిబిరంలో 101 మంది హాజరయ్యారు. అలాగే ఇతర వ్యాధులకు కూడా సుప్రజ ఆసుపత్రి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిబిరం నిర్వహణ అధ్యక్షులు జెట్ట మహేష్, మాజీ జడ్పీటీసీ లింగాలజగదీష్ చందర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పింగిలి కళాశాల కార్యశాల గోడపత్రిక ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 (ప్రభాతవార్త) :



ఆగష్టు 13, 14 తేదిలలో హన్మకొండ పింగిలి మహిళా కాలేజీ (అటానమస్) లో కాకతీయాస్ టెంపుల్స్–ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్" అనే అంశంపై జరుగు రెండు రోజుల కార్యశాల కు సంబంధించిన గోడపత్రికను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ డి.రామకృష్ణ రెడ్డి, డాక్టర్ జి.సుహాసిని, డాక్టర్ డి.సురేష్‌బాబుతో పాటు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం సేవలు అమూల్యం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 26 (ప్రభాతవార్త) :



కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం తెలంగాణలో ఇటీవల ఏర్పాటు చేసిన ఎర్త్ యూనివర్సిటీ ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో కేయూ దూరవిద్య కేంద్రం ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొట్టే భాస్కర్ హర్షంవ్యక్తం చేశారు. శనివారం కేయూలోని తన చాంబర్లో కలిసి శాలువా, పుష్ప గుచ్చి అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం సేవలను కొనియాడారు. కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడిపించినట్లే భద్రాద్రి కొత్తగూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. చిత్తశుద్ధి, మంచితనానికి మారుపేరుగా నిలిచిన ఆచార్య వల్లూరి రామచంద్రం సేవలు అమోఘం అని అన్నారు. కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ వడ్డేపల్లి మోహన్ డాక్టర్ బి ఉమా శంకర్, డాక్టర్ సూత్రపు అనిల్, డాక్టర్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకే స్ఫూర్తి కార్యక్రమం

## జిల్లాలోని 13 మండలాల్లోని 73 ప్రభుత్వ విద్యా సంస్థల్లో నేడు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త




విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వినూత్నంగా ఖస్ఫూర్తి" కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి శనివారం చేపట్టడం జరుగుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం ఉదయం జిల్లాలోని 13 మండలాలలోని 73 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో మండల ప్రత్యేక అధికారులుగా నియమించబడిన వివిధ శాఖల జిల్లా అధికారుల పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిర్వహించడం జరిగింది. యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొనిరాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకుజిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు సామాజిక సమస్యలపై, జీవన నైపుణ్యాలు, ఆరోగ్యం, పౌష్టికాహారం, పోషణ, ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై, స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యములను విద్యార్థులకు కల్పిస్తూ 73 పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. అనంతరం వన మహోత్సవం లో భాగంగా ఆయా పాఠశాలల ఆవరణలో అధికారులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యా రాణి పర్వతగిరి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ లో , గవిచర్ల మెడల్ స్కూల్ లో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, పర్వతగిరి మండలం సోమారం పాఠశాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, కెజిబివి వర్షన్నపేట లో డీఈఓ జ్ఞానేశ్వర్, సంగెం మండలం కేజీబీవీలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, వర్ధన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాల రాయపర్తి లో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, దుగ్గొండి కేజీబీవీ లో జిల్లా ఉద్యానవనాల శాఖ అధికారి శ్రీనివాసరావు, నర్సంపేట్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో డిఎంహెచ్ సాంబశివరావు, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల నెక్కొండలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల సంగెంలో జిల్లా మైనార్టీ అధికారి రమేష్, కేజీబీవీ రాయపర్తి లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, కొండూరు రాయపర్తి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జిల్లా అగ్నిమాపక అధికారి, కెజిబివి అశోకనగర్ నరంపేటలో సిటీడబ్ల్యూ ఓ సౌజన్య, జిల్లా, మండల స్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్స్, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అతివర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకు రావద్దు

## ప్రమాదం జరిగితే తక్షణమే వందకు దయల్ చేయాలి

## సకాలంలో పోలీసుల సేవలు అందుబాటులో ఉంటాయి

## కాజీపేట పోలీస్ ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి

వరంగల్ క్రైం జులై 26 ప్రభాతవార్త



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజీపేట పోలీస్ ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని శనివారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందాలని కాజీపేట పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. వాహన ధారులు పాద చారులు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. వాగులు, వంకల వద్దకు జాలర్లు, ప్రజలు చేపల వేటకు వెళ్ళకూడదని సూచించారు. పశువులను కాయడానికి వాగులు, వంకల, చెరువుల పరిసర ప్రాంతాల దగ్గరకు వెళ్లకూడదని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాజీపేట పోలీసు యంత్రాంగం ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు చెరువులు, వాగులు, వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షి ంచడానికి హన్మకొండ పోలీస్ శాఖ తరపున 24!!7 అందుబాటులో వుంటారని హామీ ఇచ్చారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# స్కూల్ బస్సులు జాగ్రత్తగా నడపాలి

## మద్యం సేవించి స్కూల్ బస్సులు నడిపితే నేరం

## డ్రైవర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలుకే

## వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత

వరంగల్ క్రైం జులై 26 ప్రభాతవార్త




మద్యం సేవించి స్కూల్ బస్సులు ఇతర వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత హెచ్చరించారు. శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన్నట్లు తెలిపారు. ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని చూసుకోవాలన్నారు. ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్టు తమ దృష్టికి వస్తే సమాచారం అందించాలని కోరారు. మద్యం సేవించి పట్టుబడితే చట్టరీత్య జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు.

# వరంగల్ వార్త

# మొక్కలు నాటి ఆక్సిజన్ శాతాన్ని పెంచుకోవాలి

## నడికూడ ఎం పి డి ఓ విమల, స్పెషల్ అధికారి నవీన్

నడికూడ, జులై 26, ప్రభాతవార్త :



మండలంలోని రాయపర్తి గ్రామంలో కలెక్టర్ ఆదేశానుసారం శనివారం మండల ప్రత్యేక అధికారి బక్కి నవీన్ కుమార్ గ్రామంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రములో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు తో సమావేశం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గజ్జెల విమల మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని రోజు రోజుకి ఆక్సిజన్ శాతం తగ్గుతుంది కావున ఇంటికి 6 మొక్కలు నాటి ఆక్సిజన్ శాతాన్ని పెంచుకోవాలని అన్నారు. మరియు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్రవంతి, మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయులు అంగన్వాడీ టీచర్స్ కార్యాలయ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాలలో కార్గిల్ దివాస్ రజితోత్సవ సబ

నడికూడ, జులై 26, ప్రభాతవార్త:



నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో కార్గిల్ దివాస్ విజయోత్సవ సభను ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కార్గిల్లో వీరమరణం పొందిన సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ భారత్ పాకిస్తాన్ మధ్య మే 1999 జూలైలో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలో, మరికొన్ని సరిహద్దుల వద్ద జరిగిందనీ ఈ యుద్ధానికి కారణం పాకిస్తాన్ సైనికులు, కాశ్మీరీ తీవ్రవాదులు నియంత్రణ రేఖ దాటి భారతదేశంలోకి చొరబడడం అని, యుద్ధ ప్రారంభదశలో పాకిస్తాన్ ఇది కాశ్మీరీ తిరుగుబాటుదారులు చేస్తున్న యుద్ధంగా పేర్కొన్నప్పటికీ యుద్ధంలో మరణించిన వారి దగ్గర లభించిన ఆధారాలను బట్టి, తర్వాత పాకిస్తాన్ ప్రధానమంత్రి, సైన్యాధిపతులు చేసిన వ్యాఖ్యలను బట్టీ ఇందులో పాకిస్తాన్ సైనిక దళాల హస్తం ఉందని రుజువయ్యిందనీ, నియంత్రణరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం, భారతీయ వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుందనీ, అంతర్జాతీయంగా వస్తున్న వత్తిడిని తట్టుకోలేక పాకిస్తాన్ సైన్యం వెనుతిరిగిందనీ ,ఎత్తైన పర్వత ప్రాంతాల మీద జరిగిన యుద్ధాలకి ఇది తాజా ఉదాహరణ అని, ఇంత ఎత్తులో యుద్ధం జరగడం వల్ల ఇరు పక్షాలకి ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయనీ అణుబాంబులు కలిగియున్న దేశాల మధ్య జరిగిన యుద్ధాలలో ఇది రెండోది అని అన్నారు. దివాస్ ప్రతి సంవత్సరం జూలై 26న జరుపుకుంటారనీ, 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ పై భారతదేశం సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ఈ రోజును జరుపుకుంటారనీ, ఈ సందర్భంగా, భారత సైనికుల ధైర్యసాహసాలను, త్యాగాలను స్మరించుకుంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకవత్ దేవా, కంచ రాజు కుమార్ అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్షీ ్మ నందిపాటి సంధ్య, నిడిగొండ అక్షయ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# పరీక్ష సజావుగా జరగాలి

**- భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం కావాలి**

**- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

*జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :*

రేపు(ఆదివారం) ఏబీవీ డిగ్రీకాలేజ్ లో జరగనున్న జీపీవో, లైసెన్సేడ్ సర్వేయర్ల అర్హత పరీక్షకి చేసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష సజావుగా జరిగేలా సరైన



పర్యవేక్షణ చేయాలనీ, ఏర్పాట్లన్ని పక్కగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే సాయంత్రం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ (3మండలాలకు సంబందించి) అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో జరిగింది. దరఖాస్తుల విచారణ ప్రక్రియ ను ఆలస్యంగా చేస్తున్న దేవరు ప్పుల, స్టేషన్‌ఘనపూర్, కొడ కండ్ల మండలాలకి సంబందించిన అధికారులను కలెక్టరెట్ కి పిలిపించి దరఖాస్తుల విచారణ అలాగే త్వరగా పరిష్కారం అయ్యేలా అదనపు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.

## ప్రతీ ఇంటిలో మొక్కలునాటాలి

*లింగాలఘణపురం, జూలై 26 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలం బండ్లగూడెం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ స్వయం మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూస్వయం సహాయక సంఘాల మహిళలందరూ ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిఇంటికి ఇండ్లలో పెంచుకునే 6మొక్కలను మహిళలకు అందజేస్తూ అందజేసిన ప్రతిమొక్క నాటేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్క మొక్క కూడా వృధా కానీయరాదన్నారు. పచ్చదనం పెంపుతో పర్యావరణం పరిరక్షింపబడుతుందని, వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని ప్రతిఒక్కరికి అవగాహన పరచాలన్నారు. అంతేగాక మొక్కలు పెంచకపోతే ఆక్సిజన్ కొరత ఎదుర్కొంటామని భవిష్యత్ తరాలకు ఇబ్బందులు ఎదురవ్వకుండా అందుకు కావలసిన మొక్కలు విరివిగా నాటాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలో చేపట్టాలని విస్తృత ప్రచారం చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మండల అభివృద్ధి అధికారి స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు. అనంతరం బండ్ల గూడెం అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలను పరీక్షించారు అనంతరం రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందచేయాలని ప్రతిరోజు హాజరైన పిల్లల వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా జీపీ కార్యాలయం సందర్శించి రికార్డులను తనిఖీచేశారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారి మత్రు నాయక్, ఈడియం గౌతమ్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురామకృష్ణ, సిడిపిఓ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ హామీద్**

*బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :*



భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటికి రాకూడదని ఎస్ఐ హామీద్ సూచించారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు, ప్రజలు విద్యుత్ స్తంభానికి, విద్యుత్తు పరిసరాలకు దూరంగా ఉండాలని అన్నారు. వాహనదారులు రోడ్డుమీద అత్యంత వేగంగా ప్రయాణించవద్దని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కల్వర్టుల పరిసర ప్రాంతంలో ఉండవద్దని కోరారు. యువకులు చెరువులు వాగుల్లో చేపలు పట్టేందుకు వెళ్ళావద్దన్నారు. గొర్ల కాపర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెట్ల కింద ఉండరాదని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్ళేటప్పుడు కరెంటు మోటార్లతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో సహాయం కోసం డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## దేవాదుల జలాలతో చెరువులు-కుంటలు నింపాలి

**-బీజేపీ మండల అధ్యక్షులు బంగారు మహేష్**

*బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :*



గోదావరి జలాలతో జనగామ జిల్లాలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపాలని, భూగర్భ జలాలు అడుగంటి నందున రైతాంగాన్ని ఆదుకోవాలని, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బంగారు మహేష్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలకేంద్రంలో వారుమాట్లాడుతూ మండలంలో సరైన వర్షాలు లేక భూగర్భ జలాలు తగ్గడం ద్వారా పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని, రైతాంగం పెట్టుబడులు పెట్టి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పంటలకు చీడపీడలు తగిలి, అనేక రూపాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నటువంటి తరుణంలో నీరు కూడా అందించకపోవడం వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టుల నుండి నీరు అందించకపోతే ఆ ప్రాజెక్టులవల్ల ఏమి లాభమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గోదావరి జలాలు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని, ప్రస్తుతం భూగర్భజాలాలు అడుగంటి కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని రైతాంగం కోసం ఒకవైపు కాళేశ్వరం ద్వారా, అరవైపు గోదావరి జలాల పైపులైన్ పంపిణీ ద్వారా ఈ ప్రాంతం చెరువులు కుంటలు నింపాలని వెల్లడించారు. రైతు పక్షపాతాన్ని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తే సరిపోదని, రుణమాఫీ కూడా అందరికీ వర్తించలేదని, రైతుబంధు మర్చిపోవడానికి రుణమాఫీ ముందట వేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని గోదావరి జనాలతో చెరువులు నింపడంతోనే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. గోదావరి జలాలు తీసుకువచ్చి చెరువులు నింపని లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ధర్నాలు రాస్తారోకాల ద్వారా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఎరువుల దుకాణాలలో తనిఖీలు

*బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :*

ఎరువుల దుకాణాలలోవ్యవసాయ శాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మండల అధికారి విధ్యాకర్ రెడ్డి, ఎస్ఐ హామీద్ కలిసి బచ్చన్నపేట ఎరువుల దుకాణాలలో శనివారం తనిఖీలు నిర్వహించారు. బచ్చన్నపేట మండలకేద్రంలోని ఎరువుల దుకాణలలోని డీలరు స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ భౌతిక నిల్వలతో సరిపోల్చినప్పుడు తేడాలు వచ్చినట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా డీలరు యూరియాని ఉద్దేశపూర్వకంగా నిల్వచేసిన, బ్లాక్ మార్కెట్ తరలించిన సదరు డీలర్ పై చర్యలు తీసుకోబడతాయని పోలీసు హెచ్చరించారు. మన మండలంలో యూరియా నిల్వలు సరిపోను అందుబాటులో ఉన్నాయి కావున రైతులందరూ ఈ విషయం గమనించి అవసరమైన మేరకు యూరియాను వాడుకోవాల్సిందిగా కోరారు. తనిఖీలలో ఏఈవోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా కృష్ణయ్యను ప్రకటించాలి

*జనగామ రూరల్, జూలై 26 ప్రభాతవార్త :*



బీసీల కోసం 50ఏండ్లుగా అనేక ఉద్యమాలు చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలని జనగామ జిల్లా బీసీ సంక్షేమ యువజన విభాగం అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లాలో బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా యువజన అధ్యక్షులు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఆర్.కృష్ణయ్యను ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుంటే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు తెలంగాణకు తగిన గుర్తింపు వస్తుందన్నారు. గతంలో ఏపీ నుంచి ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికయ్యారని ఈసారి తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అలాగే అనేక ఉద్యమాలు చేసిన ఆర్.కృష్ణయ్యకు పద్మశ్రీ, అవార్డు కూడా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## మహాదేవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*రఘునాథపల్లి, జూలై 26 ప్రభాతవార్త :*



సకల శుభాల శ్రావణ శనివారం రఘునాథపల్లి మండలంలోని వివిధ ఆలయాల్లో తెల్లవారుజాము నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేయడంతో సందడి సందడిగా నెలకొంది. మండల కేంద్రమైన రఘునాథపల్లిలోని శ్రీ మహాదేవస్వామి ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమాలు చేశారు. ఆలయ అర్చకులు పిండిపోలు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ హనుమాన్ చాలీసాతో ప్రత్యేక అర్చన చేయడం జరిగిందని, భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. చింతకింది కృష్ణమూర్తి, దేవర రమేష్. మర్కాల మహేందర్‌రెడ్డి, మరాటి శ్రీశైలం, ఇమ్మడిశెట్టి సంపత్, మల్కాపురం శ్రీకాంత్‌గౌడ్ దంపతులు, కూరెళ్ల వేదకుమార్, బి.శ్రీనివాస్, తదితరు పాల్గొన్నారు.

## ఉచిత దంతవైద్య శిబిరం

*నర్మెట, జూలై 26 ప్రభాతవార్త :*




స్థానిక గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో వామిక దంత వైద్యశాల జనగామ వారిచే చింతకింది రవి, చింత కింది సురేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ చింతకింది విభ, డాక్టర్ సింగం నిధి వందమందికి పైగా ప్రజలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించి వారు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించి మందులు రాసి అందజేశారు. నిరుపేదలకు తమవంతు సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమానికి మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజలు, తేజావత్ గోవర్ధన్, ఆ మెడపు కమలాకర్ రెడ్డి, వలబోజు శ్రీనివాస్, తీగుళ్ల భూపతిరెడ్డి, మహేందర్, మహేందర్, కందకట్ల వీరమల్లు, చిర్రా వెంకట్ రెడ్డి ,గుర్రాల దయాకర్ రెడ్డి, రవి, ఇస్లావత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి తెచ్చిన నిధులపై ప్రజలకు సమాదానం చెప్పాలి

## -నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, జులై 26, ప్రభాతవార్త




నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి పనులకు తెచ్చిన నిధులపై ప్రజలకు సమాదానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే తెచ్చిన నిధులు, రద్దు చేసిన నిధులపైన ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతోనే నేను శాసన సభ్యునిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి తండాకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేక జీవోల ద్వారా ఎస్టీ ఎన్‌డీఎఫ్ జీవో నెంబర్ 242, 260 ద్వారా 53 కోట్ల నిధులతో 37 రోడ్లను సుమారు 74 తండాలను కలుపుతూ నిర్మించే రోడ్లను మంజూరు చేసానని నేడు గెలిచిన ఎమ్మెల్యే వాటిని రద్దు చేసి నియోజకవర్గ గిరిజన ప్రజలపైన కక్ష తీర్చుకుంటున్నాడని, గత 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో గెలిచిన ఎమ్మెల్యే తెచ్చిన నిధుల కన్నా రద్దు చేసిన నిధులే ఎక్కువ. గిరిజన తండాలకు శాశ్వత రవాణా సౌకర్యం కల్పించుటకు మరియు తండాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నేను నిధులు తీసుకువస్తే కుట్రపూరితంగా రోడ్లను రద్దు చేయడంతో పాటు కేవలం తన ఏజెన్సీ మాత్రమే పనులు చేయాలి మిగతావారు ఎవరు పనులు చేయకూడదని కాంట్రాక్టర్లను బెరిస్తూ రోడ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నాడన్నారు. టెండర్లూ పూర్తి చేసుకొని పురోగతిలో ఉన్న పనులను కూడా రద్దు చేయాలని అధికారులపైన ఒత్తిడి తెస్తూ రాతపూర్వకంగా లెటర్లు పెడుతున్నాడన్నారు. నిబంధనలకు విరుద్దంగా తన సొంత ఏజెన్సీ పేరుమీద రోడ్లను మార్చుకొని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అధికారులను బెదిరిస్తూ ఇష్టారీతిన రోడ్ల నిర్మాణం చేస్తున్నారన్నారు. నెక్కొండ, నల్లబెల్లి మండలంలో జీవో నెంబర్ 242 ద్వారా మంజూరైన 13 రోడ్లు, 17 కోట్ల 69లక్షలతో మంజూరైన రోడ్లను రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపిపిలు, మాజీ వైస్ ఎంపిపి, క్లస్టర్ బాధ్యులు, మండల నాయకులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## బాలాజీ టెక్నో స్కూల్ ఘనంగా కార్గిల్ విజయ్‌దివాస్

నర్సంపేట, జులై 26, ప్రభాతవార్త




పట్టణంలోని లక్నెపల్లి బాలాజీ టెక్నోస్కూల్‌లో ఎన్‌సిసి పదవ బెటాలియన్ ఆదేశాల మేరకు ఘనంగా కార్గిల్ విజయ్‌దివాస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్ హాజరై మాట్లాడుతూ మే 1999న పాకిస్తాన్ చొరబాటుదారులు దొంగ చాటున నియంత్రణ రేఖను దాటి భారత భూభాగాన్ని ఆక్రమించారని అలాగే శ్రీనగర్ లేహ్‌ను కలిపే కీలకమైన జాతీయ రహదారి 1-ఏను విడదీయడం వారి దుష్ట లక్ష్యంగా చేసుకొని భారత సైన్యంపై దాడి జరిపారని, అందుకు తగ్గట్టుగానే భారత సైన్యం కళ్లలో జాతీయ జెండాను గుండెల్లో దేశభక్తిని కలిగి శత్రుతూటాలకు ఎదురొడ్డి శత్రుమూకను తరిమికొట్టి కార్గిల్ యుద్ధంలో గెలిచిన రోజు గుర్తుగా కార్గిల్ విజయ్‌దివాస్‌గా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం యుద్ధంలో అమరులైన వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే.రమేష్, రామ్మూర్తి, విజయ్, గౌతమ్, కనకయ్య, కిషోర్, రాము, ఓదేలు, కనకరాజు, అనిత, వ్యాయామ ఉపాధ్యాయులు భవాని, చందు, పార్వతి, ఎన్‌సిసి క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, జులై 26, ప్రభాతవార్త



మండలంలోని తోపనపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు మునిగే అశోక్ తండ్రి మునిగే దేవదాసు మరణించగా వరంగల్ జిల్లా మాజీ జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్దిస్వప్న సుదర్శన్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వీరితో పాటు నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ డైరెక్టర్ సూరం రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి అపర్ణ, రవీందర్‌రావు, మండల నాయకులు బక్కి కుమారస్వామి, తోపనపల్లి పార్టీ అధ్యక్షులు వెంకన్న, ఉపసర్పంచ్ బండారి సమ్మయ్య, సొసైటి డైరెక్టర్లు మట్టె బాబు, రత్నం, గ్రామ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దొంతి చిత్రపటానికి పాలాభిషేకం

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం వెంట వెంటనే నిధులు మంజూరి చేస్తుంది. దీంతో ఆయా లబ్ధిదారులు కాంగ్రెస్ మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిందం కుమార్, మాజీ సర్పంచ్‌లు గణేష్, భాస్కర్, నాయకులు, చీకటి రాజు, మంద సోమయ్య, మల్లం వేణు, చీకటి చిన్న రాజు, మల్లం సాగర్, సప్పిడి సాగర్, దాసరి కట్టయ్య, ప్రభాకర్, కుక్కల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

-కోనాపురంలో అలాగే మండలంలోని కోనాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల వేడుకలు నిర్వహించారు. గ్రామంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇందులో గ్రామ పార్టీ అధ్యక్షుడు కల్లెపు రాజశేఖర్, మండల నర్సింహరాములు, ఉప్పునూతుల లింగమూర్తి, తాటికొండ బ్రహ్మయ్య, కల్లెపు రవీందర్, పురం మల్లయ్య, గొటుకుల సంపత్, తాటికొండ జనార్ధన్, హౌజింగ్ ఏఈ భవ్య, కార్యదర్శి ప్రమీళ తదితరులు ఉన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో వన మహోత్సవం

నర్సంపేట, జులై 26, ప్రభావార్త

పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అమర్నాథ్ అధ్యక్షతు మున్సిపల్ కమీషనర్ భాస్కర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణమునకు సంబందించిన వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యం.నవీన్‌కుమార్, స్కూల్ సిబ్బది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల స్థాయి నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలి

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలని తహసీల్దార్ అబీద్‌అలీ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా శనివారం జీవణ నైపుణ్యాలు మానసిక వికాసం కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తములను దేశభక్తులను సామాజిక వేత్తలను మేదావులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల ఏకాగ్రత పాటించడం ఎంతో ముఖ్యమన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో ప్రయాణించాలన్నారు. పోటి తత్వాన్ని అలవర్చుకుంటేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ, ఆర్ఐ రశీద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -మార్కెట్ చైర్మన్ పాలాయి

చెన్నారావుపేట, జులై 26, ప్రభాతవార్త



రైతులకు చేయూతనందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లింగపురం గ్రామంలో ప్రభుత్వం ద్వారా మంజూరి అయిన రూపాయలు 13లక్షల విలువైన బిందు సేద్యం పరికరాలను లబ్ధిదారులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ బిందు సేధ్యం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో సబ్సిడి అందక రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తుందన్నారు. ఇవే కాకుండా రానున్న రోజుల్లో వ్యవసాయ యాంత్రీకరణతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత రైతులు ఇలాంటివి వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్, మాజీ వైస్ ఎంపిపి పురం రాంబాబు, తప్పెట స్వామి, అశోక్, గోపతి కొమురయ్య, బూషబోయిన అయిలయ్య, సంస్థ డిపివో చారి, రాజు, రైతులు కుమారస్వామి, సూరయ్య, తదితరులు ఉన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

*అనంతగిరి జులై 26 ప్రభాత వార్త:*
అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలో అన్ని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. మండలంలో అర్హులైన 656 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 522 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. మండలంలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు. రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో



ఉపయోగపడుతుందని వివరించారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని ఆర్డీవో స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హిమబిందు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, ఆర్ ఐ వెంకట నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ కొనతం ఉమా శ్రీనివాస్ రెడ్డి, ఈదుల కృష్ణయ్య, బాబు నాయక్, కృష్ణా నాయక్, వైస్ ఎంపీపీ రామ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, నాగేందర్ రెడ్డి, కలకోవ వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, బద్దం కృష్ణారెడ్డి, బుర్ర నర్సిరెడ్డి, గుర్రాల వెంకట్ రెడ్డి, హామనుతుల వెంకటయ్య, జ్ఞనేదార్ రెడ్డి, దస్తగిరి, అనిల్ రెడ్డి, నాగుల మీరా, కిరణ్ రెడ్డి, వేణు నాయక్, బి. సత్యనారాయణ, కే. వేణు, రెవిన్యూ సిబ్బంది, వివిధ గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమించాలి

*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*
దేశంలో గడిచిన 11 సంవత్సరాల కాలంలో బిజెపి మతోన్మాద శక్తులు దేశంలో మతత్వ రాజకీయాలు రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలికలు తెస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి విమర్శించారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతుల ఆమె ముఖ్య అతిథిగా హాజరై క్లాసులను ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ లౌకిక రాజ్యాంగాన్ని మార్చి సనాతన ధర్మం పేరుతో మనువాద రాజ్యాంగాన్ని అమలుకు పూనుకుంటున్నారని ఆమె విమర్శించారు. కేంద్రంలో మోడీ అధికారులకు వచ్చిన నాటి నుండి అనేకమంది లౌకిక మేధావులను అభ్యుదయ వాదులను హత్య చేస్తున్నారని ప్రశ్నించే గొంతు నొక్కుతున్నారని



ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశ పరిరక్షణ కోసం వామపక్ష లౌకిక శక్తులన్నీ ఐక్యం కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తన ఎన్నికల వాగ్దానాలో ప్రకటించిన పథకాలుఅమలు నేటికీ అమలుకు నోచుకోవటం లేదని ఆమె విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చే రెండు మాసాలలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి ఆధ్వర్యంలో సిరిపురం గోపాలపురం గ్రామాలకు చెందిన వివిధ రాజకీయ పార్టీల నుండి 30 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరారు. శిక్షణా తరగతుల్లో ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ వివరించగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు వివిధ అంశాలపై క్లాసులు బోధించడం జరిగింది . కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఏనుగుల వీరాంజనేయులు, బెల్లం కొండ హనుమయ్య, కాసాని కిషోర్, మల్లెల ఎంకన్న, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కన్నెబోయిన సైదులు, పసుపులేటి నాగమణి, మల్లెల స్వాతి, ఎస్కే సైదా హుస్సేన్, పి హనీఫ్, సంపత్ పిచ్చయ్య, ఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయం



*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన హఫీజ్ 198384 సంవత్సరంలో స్థానిక శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాడు. హఫీజ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో బాల్య స్నేహితులంతా కలసి 74 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి స్నేహభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ సందీప్, డాక్టర్ జంపాల శ్రీనివాస్, శ్రీనివాసచారి, మోలానా, బిక్షమాచారి, హరి శంకర్, గులాం, మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

## నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల నిర్మాణం



*నడిగూడెం, జూలై 26, ప్రభాతవార్త:*
వర్షపు నీరు వృధా కాకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంటలను నిర్మించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నడిగూడెం మండల ప్రత్యేక అధికారి, డీఎఫ్ఓ సతీష్ కుమార్ కోరారు. శనివారం నడిగూడెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలను జిల్లా పిడి అప్పారావు తో కలసి పరిశీలించారు. ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ నీటిమట్టం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలను అధికారులు చైతన్య పరచాలని అన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ ఇమామ్, ఎంపీఓ విజయ్ కుమారి, ఏపీవో రవీందర్, ఈసీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, టీఎ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

*చిట్యాల, జూలై 26 ప్రభాతవార్త:*



కుటుంబ కలహాలతో మండలంలోని అందుకు తండా గ్రామానికి చెందిన సంఘ దేవేందర్ అనే వ్యక్తి గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. గ్రామానికి చెందిన సంఘ దేవేందర్ కు బూజులూరు గ్రామానికి చెందిన కోమలతో గత నాలుగు నెలల జీతం వివాహం జరిగిందని తెలిపారు. రెండు మాసాలు అన్యోన్యంగా సాగినట్లు చెప్పారు. తర్వాత కోమల వేరే కాపురం పెడదామని దేవేందర్ ను పలుమార్లు కోరినట్లు పేర్కొన్నారు. దేవేందర్ సోదరుడు అజయ్ తన భార్యతో ఈనెల 24న వారి తల్లిగారి గ్రామమైన సోమనపల్లికి వెళ్లగా అదే రోజు మృతుడి అత్త లింగాల రాజమ్మ, మృతుడి వదిన దేవేందర్ తో గొడవ పడినట్లు చెప్పారు. తో మనస్థాపానికి గురైన దేవేందర్ ఇంట్లో ఉన్న గుర్తు తెలియని పూల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కి పంపినట్లు తెలిపారు. పరకాల లోని సంతోష్ నర్సింగ్ హోమ్ కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు మృతుడి సోదరుడు అజయ్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## వెంకటపాలం చెరువు తూముపై పడిన గండి

**-పరిశీలించిన తహసీల్దార్ ముప్ప కృష్ణ**

*నల్లబెల్లి, జులై 26, ప్రభాతవార్త*



గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాల సమీపంలోని చెరువులు కుంటలు పూర్తిగా నిండి నిండుకుండాలా మారాయి ఈ నేపథ్యంలో మండల కేంద్రానికి సమీపంలో గల ముచ్చింపుల గ్రామ శివారు వెంకటపాలం చెరువు తూముపై గండిపడింది ఈ సంఘటనను గమనించిన స్థానిక ఆయకట్టు రైతులు ముందస్తుగా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తహసీల్దార్ ముప్పు కృష్ణకు సమాచారం అందించారు. వెంకటపాలం చెరువుకట్టతో పాటు గండి పడిన ప్రాంతాన్ని తహసీల్దార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఈ సమస్య పరిష్కారం కోసం వెంటనే స్పందించాలని ఆదేశాలు జారీ చేస్తూ చరవాణి ద్వారా సమాచారాన్ని అందించినట్లు ఆయన పేర్కొన్నారు. సత్వరమే గండిపడిన ప్రాంతాన్ని పూడ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేస్తామని ఆయన గ్రామస్తులకు హామి ఇచ్చారు. వీరి వెంట రెవెన్యూ సిబ్బందితో పాటు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటి సీఎం

బయ్యారం,జూలై26,(ప్రభాతవార్త):



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. మండలపార్టీ అధ్యక్షుడు తాత గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ, శంకర్‌నాయక్‌లతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ అంగోతు బిందు, ఐలయ్య, మురళికృష్ణ, సత్యనారాయణ, శ్రీను, సునీల్, నరేష్, వీరబాబు, శ్రీను, శోభన్, శ్రీకాంత్, లెనిన్, కీర్తి ఉదయ్, సతీష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన అధనపు కలెక్టర్

బయ్యారం,జూలై26,(ప్రభాతవార్త):



బయ్యారం మండల తహశీల్దారు కార్యాలయాన్ని జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గతంలో మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన ధరఖాస్తులను క్షున్నంగా పరిశీలించి సంబంధిత వ్యక్తులకు నోటీసులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. కార్యాలయ సిబ్బంది త్వరితగతిన పనులు చేయాలని, సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఆర్.ఐలు సందీప్, ఉపేందర్, కార్యాలయ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు

బయ్యారం,జూలై26,(ప్రభాతవార్త):

మండలంలోని రైతులకు యూరియాను అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు. శనివారం మండలంలోని కొత్తపేటలో దివ్య ఫర్టిలైజర్, సాయిబాబా ట్రేడర్స్, మదీనా షాప్, రామచంద్రాపురంలోని సన ట్రేడర్, శ్రీరామ ఫర్టిలైజర్స్, బయ్యారం ఫాక్స్‌ను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. షాప్‌ల యజమానులు స్టాక్‌బోర్డు, బిల్‌బుక్స్, ఈపాస్ మిషన్ అన్ని సరిగా ఉండేలా చూసుకోవాలని, రైతులకు బయోమెట్రిక్ ద్వారానే యూరియా అమ్మకాలు జరుపాలన్నారు. రైతులు యూరియా వాడకంలో మెళకువలు పాటించాలని, అనవసరంగా యూరియా నిల్వలు చేసుకోకూడదన్నారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.



## స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యంలో టీషర్ట్‌ల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,జూలై26,(ప్రభాతవార్త):



స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యంలో అచ్చ ప్రశాంత్-ప్రియాంక దంపతులు తమ పాప ప్రైవేట్ పాఠశాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన సందర్భంగా, 1996-97తక్షశిల స్కూల్ పదవ తరగతి విద్యార్థులు రామసహాయం జయకర్‌రెడ్డి జాజ్జపకార్యం శనివారం మండలంలోని కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టీషర్ట్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జి.ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం అన్నారు. స్ఫూర్తి సొసైటి అధ్యక్షులు రామసహాయం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది ముందుకు రావాలన్నారు. తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సహాయం చేయడం కోసమే పనిచేస్తుందని, ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో డ్రెస్‌కోడ్ ఉండాలనే లక్ష్యంతో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయ బృందం సోహన్‌బి, శ్రీనివాసరావు, రవి, పి.ఈటి వెంకటేశ్వర్లు, సతీష్‌కుమార్, వీరభద్రం, మల్లారెడ్డి, తిరుపతి, యూస్నీ, సోమేశ్వర్, కృష్ణమూర్తి, యుగేందర్, రాధిక, సువర్ణ, శ్రీజ, కవిత పాల్గొన్నారు.

## మహనీయులకు ఘన నివాళులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై26,(ప్రభాతవార్త):



దేశంకోసం ప్రాణాలర్పిస్తున్న వారికి నివాళులు అర్పిస్తున్న క్రమంలో నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు, స్వాతంత్ర్య సమరయోధులు నీరా ఆర్య 27వ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సేవాసమితి వ్యవస్థాపకులు కందుల నాగరాజు మాట్లాడుతూ సరిహద్దులను కాపాడేవారు జవాను అయితే నేలకు జీవం పోసేవారు రైతు అని అన్నారు. వీరిద్దరి బట్టలు వేరైనా గమ్యం ఒక్కటే, మార్గాలు వేరైనా త్యాగం ఒక్కటే అన్నారు. దేశంకోసం సమయాన్నిచ్చి దేశ సైనికులుగా మారాలన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు నీరా ఆర్య యొక్క దేశభక్తి, త్యాగం గురించి వివరించాడు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వివేక్, గంగాధర్, రోహిత్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్, నాగరాజు, మాజీ సైనికులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజెఎఫ్ ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్, జూలై26,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ పట్టణంలోని ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ద్వితీయ మహాసభలను ఆగస్టు 8వ నిర్వహించనున్న నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లోని డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్, డియంహెచ్‌వో రవిరాథోడ్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణిలు సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం పట్ల మరింత విశ్వాసం పెంచాలన్నారు. ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ తేజావత్ రవినాయక్, మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ బానోత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు గుగులోతు శ్రీనివాస్‌నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నర్సింహానాయక్, మోహన్, శ్రీనివాస్, బోడ శ్రీనివాస్, గణేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పెన్షన్ పంపిణీ విధానంపై శిక్షణ తరగతులు

మహబూబాబాద్ టౌన్,జూలై26,(ప్రభాతవార్త):



జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో శనివారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు, పోస్టాఫీస్ సిబ్బంది, సంబంధిత విభాగాల వారికి పెన్షన్ పంపిణీ విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదనరాజు తెలిపారు. ప్రభుత్వం కల్పించే వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర వారు చేయూత పథకం ద్వారా పెన్షన్ పొందడం జరుగుతుంన్నారు. ప్రస్తుతం కొంతమంది వేలిముద్రల ద్వారా సాంకేతిక సమస్యలు ఏర్పడడం జరిగిందని, అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఫెస్ రీడింగ్ ద్వారా పెన్షన్ పంపిణీకి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ హరిప్రసాద్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పోస్టాఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

### -జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ

మహబూబాబాద్ టౌన్,జూలై26,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగబోయే గ్రామపాలన అధికారుల పరీక్ష, తెలంగాణ మోడల్‌స్కూల్‌లో నిర్వహించే లైసెన్స్‌డ్ సర్వేయర్ల పరీక్ష కేంద్రాలను శనివారం జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్‌టొప్పొ సందర్శించి పరిశీలించారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో కావాల్సిన సౌకర్యాలను కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట పరీక్షల నోడల్ అధికారులు నర్సింహమూర్తి, డాక్టర్ ఏ.రవీందర్‌రెడ్డి, డిహెచ్‌వో మరియన్న, సంబంధిత అధికారులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, జూలై 26, (ప్రభాతవార్త)



ఇటీవల మృతిచెందిన నర్సంపేట పట్టణ సీనియర్ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అప్పాల సుదర్శన్ బాబాయ్ సుంకరి సాంబయ్య కుటుంబ సభ్యులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం పరామర్శించి ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం నర్సంపేట ఎస్‌బీఐ బ్యాంక్‌లో డ్రైవర్‌గా పనిచేసిన ఆకుల కుమార్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, వాసం సాంబయ్య, శివరాత్రి స్వామి, మద్దెల సాంబయ్య, బిట్ల రామకృష్ణ, పట్టణ యువజన నాయకులు దొమ్మటి సంతోష్, నల్లబెల్లి, మాజీ సర్పంచ్ పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

తొర్రూరు జూలై 26 ప్రభాతవార్త

బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. వర్షాలు కురుస్తున్నప్పటికీ లెక్కచేయకుండా శనివారం పట్టణంతోపాటు మండలంలోని చర్లపాలెం, గోపాలగిరి, గుర్తురు, చింతలపల్లి, కొమ్మనపల్లి తండ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలను ఎల్లవేళలా అన్ని విధాలుగా కాపాడుకుంటామని,పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను అన్ని విధాలుగా అండగా



నిలుస్తానని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అన్ని స్థానాలలో గెలిపించి సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, మంగళపల్లి రామచంద్రయ్య,జినుగా సురేందర్ రెడ్డి, జక్కుల రామ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,కందాడి అచ్చిరెడ్డి, పెరటి యాకూబ్ రెడ్డి,కాందాడి అశోక్ రెడ్డి,కంచర్ల వెంకటాచారి, ధరావత్ సోమన్న, పంజా కల్పన,మోత్కూరి రవీంద్ర చారి, బాలకృష్ణ,రాజేష్ యాదవ్, మహేష్ యాదవ్,పాద్యా రమేష్ నాయక్,వల్లపు మల్లయ్య, ధర్మారపు మహేందర్, యనమల శ్రీనివాస్,అలువాల సోమయ్య, వెలుగు మహేశ్వరి,తోట అశోక్,మనోహర్, వెంకన్న, ఉపేంద్ర,గిరిధర్, పరశురాములు,బుచ్చి రాములు,మురళి తదితరులు పాల్గొన్నారు.

## సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

తొర్రూరు జూలై 26 ప్రభాతా వార్త



దేశ రక్షణ కోసం పాటుపడే సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని సంక్షేమ బాలికల గురుకులం ప్రిన్సిపాల్ విజయరత్నమాల తెలిపారు.కార్గిల్ విజయ దివస్ ను పురస్కరించుకొని మేరా యువభారత్, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అమర సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బానోతు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు శత్రుదేశంపై అసమాన పరాక్రమం ప్రదర్శించారని కొనియాడారు. శత్రు సైనికులను మట్టుబెట్టి ఆపరేషన్ విజయ్ ను విజయవంతం చేశారన్నారు. ఎందరో సైనికుల త్యాగాల ఫలితంగా భారత్ సురక్షి తంగా ఉందని, వారి త్యాగాలను ఏటాస్మరించుకోవాలన్నారు. యువత, విద్యార్థులు దేశభక్తుని పెంపొందించుకోవాలని, సైన్యంలో చేరి సేవలు అందించేందుకు ముందు వరసలో నిలవాలని కోరారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :

బీజేవైఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జంగా రాజవేంకట నర్సింహారెడ్డి అధ్యక్షతన కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని సెమినార్ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్‌గౌడ్, బీజేపీ జిల్లా నాయకులు రిటైర్డ్ ఆర్మీ కల్నాల్ డా.భిక్షపతి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999నాటి కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ దళాలపై సాధించిన విజయాన్ని స్మరించుకోవడానికి భారతదేశం ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను జరుపుకుంటుందన్నారు. భారత సాయుధ బలగాల ధైర్యసాహసాలకు, ధైర్యానికి, త్యాగాలకు దేశం మొత్తం నివాళులర్పిస్తుందని ఈ రోజున మన జాతి గౌరవం కోసం పోరాడిన వీరులకు నివాళులు అర్పిస్తూ కార్గిల్ విజయం ప్రాముఖ్యతను, యుద్ధాన్ని ఆవిష్కరించిన సంఘటనలను ప్రతిబింబిద్దాని ఈ సందర్భంగా తెలిపారు. దాదాపు 3నెలల యుద్ధం తర్వాత జూలై 26, 1999నాటికి భారత బలగాలు కార్గిల్ సెక్టార్ నుండి చొరబాటుదారులను విజయవంతంగా తరిమికొట్టాయని అప్పటి నుండి మన సైనికుల త్యాగాలను పురస్కరించుకుని భారతదేశం ఈ కార్యక్రమాన్ని కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటోందని వక్తలు తెలిపారు. అంతేకాకుండా కార్గిల్ వీరుల త్యాగాలను, ధీరత్వాన్ని దేశం, దేశ ప్రజలు స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. బీజేవైఎం నాయకులు విజయ్, దడిగే రవి, చింతకింది సంతోష్, ఉప్పెంగుల రాజు, రాష్ట్రార్ సింగ్, శ్రీకాంత్, పవన్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం,పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- ఎంపాడీవో వెంకట మల్లికార్జున్**

బచ్చన్నపేట, జూలై 26 ప్రభాతవార్త :

గ్రామాలలో ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటమల్లికార్జున్ అన్నారు. శనివారం ఇటుకాలపల్లి గ్రామంలో రికార్డుల పరిశీలించి, సీజనల్ వ్యాధులు, ఎస్ఎస్జి ఫీడ్‌బ్యాక్-2025, పారిశుధ్యంపై తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. వర్షాలు మొదలవగానే, ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం, గ్రామాలలోని పరిస్థితులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని, నిలిచిపోయిన నీటిని తొలగించాలని, ఇది దోమల వ్యాప్తిని అరికడుతుందన్నారు. పారిశుధ్య కార్మికులకు తగినంత సిబ్బందిని, పరికరాలను సమకూర్చాలని, ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వచ్చే జ్వరాలు, డయేరియా, చర్మ వ్యాధులు వంటి వాటిపై ప్రజలను చైతన్య పరచాలి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. కంపౌండర్లు వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలి. యాంటీలార్వా మరియు దోమతెరలు వంటివి ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అధిక వర్షాల వల్ల జరిగే నష్టాలను అంచనా వేయడానికి బృందాలను ఏర్పాటు చేయాలి. భారీ వర్షాల వల్ల ఇళ్లు దెబ్బతిన్నవారికి, ఆహార పదార్థాలు అవసరమైన వారికి సహాయం అందించాలి. పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలి.ప్రజలకు వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. రైతులను వర్షపు నీటి సంరక్షణ, పంటల రక్షణ గురించి అవగాహన కల్పించాలని, రైతులు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో పొందేలా చూడాలన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించడానికి సహాయం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన, పంచాయితి కార్యదర్శి దర్మ సతీష్ రెడ్డి, ఆశవర్కలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త



## యూరియాపై రైతులు ఆందోళన చెందొద్దు :

**మండల వ్యవసాయ అధికారి ఎస్ యాస్మీన్**

నెల్లికుదురు,జూలై 26,ప్రభాతవార్త



మండలంలోని అయా ఫర్టిలైజర్స్ షాపులు,ఆగ్రోస్,పిఏసిఎస్ సెంటర్లలో రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని,రైతులు యూరియా దొరకదనే వదంతులు నమ్మొద్దని స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్ అన్నారు.శనివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు షాపులను తనిఖీ నిర్వహించి,క్షేత్రస్థాయిలో నిల్వలను సంబంధిత రికార్డులతో సరిచూశారు.మండలంలోని ఫర్టిలైజర్ షాపుల్లో 256 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు.రైతులకు సరిపడినంత యూరియా ఉన్నప్పటికీ,యూరియాను అధికంగా వాడటం వలన భూసారం దెబ్బతిని పంటల దిగుబడి తగ్గుతుందని,ప్రస్తుతం నానో యూరియాతో పంటల దిగుబడితోపాటు భూసారం నష్టపోకుండా ఉంటుందని రైతులకు సూచించారు.ఎరువుల డీలర్లు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను రైతులకు విక్రయించాలని,అధిక ధరలకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## అదుపుతప్పి బావిలో పడిన ట్రాక్టర్

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 26




పొలం దున్నే ట్రాక్టర్ బావిలో పడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురు మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పూదరి మల్లయ్య ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామ శివారులో శుక్రవారం రాత్రి పొలం దున్ని సీతారాంపురం ఇంటికి వెళుతుండగా చీకటిలో అదుపుతప్పి రహదారికి ఆనుకొని ఉన్న బావిలో పడిపోయింది వ్యవసాయానికి ఉపయోగపడే ట్రాక్టర్ బావిలో పడి నీటిలో మునిగిపోవడంతో ఆర్థికంగా నష్టపోవాల్సి వచ్చిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు

## ఎమ్మార్పీ ధరకే ఎరువులను విక్రయించాలి

**ఏవో భూక్యా మహేందర్**

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 26

యూరియాను నిల్వచేసి అధిక ధరలతో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో భూక్యా మహేందర్ అన్నారు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం ఏవో ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని రైతులకు సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని ఎవరు ఆధైర్యపడవద్దని ఎరువులను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు మండలం పరిధిలోని సొసైటీ, ఆగ్రోస్, మరియు ప్రైవేటు దుకాణాల వద్ద యూరియా160 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 100, ఎం ఒ పి 54, ఇతర ఎరువులు 800 మెట్రిక్ టన్నులు ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు తెలిపారు



# హత్య కేసులో నిందితుల అరెస్టు

కేసముద్రం, జులై 26, ప్రభాతవార్త
మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో భూమి తగాదాల విషయంలో కంకల ఉప్పలయ్యను హత్య చేసిన కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను శనివారం అరెస్టు చేసినట్లు మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు తెలిపారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్టు వివరాలను వెల్లడించారు. కంకల ఉప్పలయ్యను అతని స్వంత బావమరిది కొనకొండ మల్లేష్, బావమరిది భార్య ఉమలు ఒక పథకం ప్రకారం హత్య చేసినట్లు తెలిపారు. నిందితుడు మల్లేష్ తండ్రి పేరుమీద ఉన్న 3.10 ఎకరాల భూమిని తనకు తెలియకుండానే ఉప్పలయ్య అతని పేర, అతని భార్య, అక్కల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడన్న వివాదం నేపథ్యంలో వీరిద్దరి మధ్య తరచుగా గొడవలు జరిగేవని, ఈ క్రమంలో మల్లేష్ అతని భార్య ఉమ కలిసి ఉప్పలయ్యను హత్య చేయాలని పథకం పన్నారని, ఈనెల 23న ఉప్పలయ్య గ్రామశివారులో గొర్రెలను మేపేందుకు వెళ్లిన సమయంలో మల్లేష్, ఉమ కలిసి అతనిపై స్టీల్‌రాడ్, కత్తి, సలాకుతో దాడి చేసి తలపై



కొట్టడంతో ఉప్పలయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు డిఎస్పి తెలిపారు. అతను మృతి చెందినట్లు నిర్ధారించుకొని ద్విచక్రవాహనంపై వెనుదిరిగిన వీరు హత్య కొరకు ఉపయోగించిన ఆయుధాలను ఓ గడ్డివామిలో దాచిపెట్టి వరంగల్‌కు పారిపోయారని తెలిపారు. హత్య సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్న తరుణంలో శనివారం మల్లేష్, ఉమలు ఉప్పరపల్లిలోని తమ ఇంటికి వెళుతున్న క్రమంలో గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద వారిద్దరిని అరెస్టు చేసి వారి ద్విచక్రవాహనం, ఫోన్‌తో పాటు హత్యకు ఉపయోగించిన స్టీల్‌రాడ్, కత్తి, ఇనుప సువ్వ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నిందితులను సకాలంలో పట్టుకున్న సిఐ, ఎస్ఐలను జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. సమావేశంలో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్ఐలు నరేష్, కరుణాకర్, రవికిరణ్, దీపిక పాల్గొన్నారు.




## బిజెపి మండల కార్యవర్గ విస్తరణ

గూడూరు, జులై 26, ప్రభాతవార్త
బిజెపి గూడూరు మండలశాఖ కార్యవర్గాన్ని విస్తరించారు. ఇంతకుముందు మండలశాఖ అధ్యక్షుడి ఎన్నిక మాత్రమే నిర్వహించి మిగతా కార్యవర్గాన్ని నియమించలేదు. కాగా శనివారం పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు గద్దం అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని నియమించినట్లు పార్టీ మండల కమిటీ ప్రకటించింది. మండలశాఖ ఉపాధ్యక్షులుగా వాంకుడోతు భద్రు, పాండవుల మల్లయ్య, అద్దూరి బ్రహ్మచారి, చెవుల స్పందన, ప్రధాన కార్యదర్శులుగా నల్లగొండ అనిల్, దారావత్ దేవేందర్, కోశాధికారిగా గుజ్జ సురేందర్‌రావును నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి, మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్నలతో పాటు పలువురు ఆ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి

కేసముద్రం, జులై 26, ప్రభాతవార్త



ప్రతి పాఠశాలలో బాలల గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని ఎమ్మీఓ కాలె యాదగిరి కోరారు. మండలంలోని తాళ్లపూసపల్లి హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో పఠనా నైపుణ్యాలు వృద్ధి చెందడానికి గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. వీటి ఏర్పాటు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం కోట కనకయ్య, ఆర్‌పి పట్నాల సత్యనారాయణ, సెక్రెటరీ గోపాల శ్రీధర్, సిఆర్‌పి పద్మ, ఉపాధ్యాయులు రత్నమాల, దీపిక, ప్రభాకర్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హెచ్చరికల ఫ్లెక్సీలు ఏర్పాటు

గూడూరు, జులై 26, ప్రభాతవార్త
ఇటీవల కురుస్తున్న వర్షాలకు మండలంలో వాగులు, కాలువల ప్రవాహ ఉధృతి పెరిగిన చోట ముందు జాగ్రత్త చర్యగా గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శనివారం హెచ్చరికల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. వర్ష ప్రభావంతో జలకళ సంతరించుకున్న చెరువులు, కుంటలు మత్తడి పోస్తుండడంతో పట్టణ సమీపంలోని పాకాల వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నది. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున నీటిలో దిగరాదని, చేపలు పట్టరాదని, అదే విధంగా వాగు దాటే ప్రయత్నం చేయవద్దని సూచిస్తూ వాగు వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. గూడూరు-భూపతిపేట ఎన్‌హెచ్‌పై మార్గమధ్యంలోని రాళ్లవాగు వంతెన వద్ద కూడా పోలీసులు హెచ్చరిక ఫ్లెక్సీ పెట్టారు. వంతెనపై రోడ్డు బిటి లేచిపోయి గుంతలుగా



మారగా అక్కడ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాహనాలను నెమ్మదిగా తీసుకువెళ్లాలని ఆ ఫ్లెక్సీ ద్వారా పోలీసులు కోరారు.

# కుటుంబ విలువలను ప్రోత్సహిస్తూ ప్రత్యేక అవగాహన

జులై 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్
ప్రపంచ ఐ వి ఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్ సహకారంతో ఒక ప్రత్యేక ఫెర్టిలిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఐ వేల్యూ ఫ్యామిలీ ఫర్ ఇండియాస్ బ్రైట్ ఫ్యూచర్ అనే థీమ్‌తో, యువత మరియు మహిళలకు కుటుంబ నిర్మాణ ప్రాధాన్యత, ఫెర్టిలిటీ ఆరోగ్యంపై సమయానుకూల అవగాహన, మరియు తల్లి - శిశు ఆరోగ్య రక్షణ వంటి అంశాలను చేరువ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జలగం కావ్యరావు (రీజినల్ మెడికల్ హెడ్), డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ శ్రీలక్ష్మి (ప్రెసిడెంట్ డబ్ల్యు ఓ జి ఎస్) డాక్టర్ కూరపాటి రాధిక (జనరల్ సెక్రటరీ డబ్ల్యు ఓ జి ఎస్ డాక్టర్ అంబరీష్ (ఆర్ ఎం ఓ) గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్),... మరియు పలు గౌరవనీయ వైద్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో జయ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు కూడా పాల్గొని తమ సహకారం అందించారు.ప్రధాన ఉద్దేశ్యం - కుటుంబ నిర్మాణంపై సమాజ అవగాహభారతదేశంలో తగ్గుతున్న జననాల రేటు, భవిష్యత్ తరాలకు పెద్ద సవాలుగా మారుతోంది. ఈ నేపథ్యంలో సమాజంలో ఫెర్టిలిటీ ఆరోగ్యం, సమయానుకూల వైద్య సలహా, మరియు తల్లితనం అవగాహన పై చర్చలు జరపడం అత్యంత అవసరం. యువతలో ఈ అవగాహన పెంపొందించడానికి వైద్య నిపుణులు శాస్త్రీయ సమాచారం పంచుకున్నారు. మరియు ఐ వి ఎఫ్ వంటి ఆధునిక చికిత్సలపై ఉన్న అపోహలను నివృత్తి చేశారు. సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంకార్యక్రమం సందర్భంగా వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. ఇది భవిష్యత్ తరాల కోసం పర్యావరణ పరిరక్షణ మరియు కుటుంబ నిర్మాణానికి ఒక సంకేతాత్మక చిహ్నంగా నిలిచింది. ఈ కార్యక్రమం పూర్తిగా సామాజిక ప్రయోజనాల కోసం.. నిర్వహించబడింది, మరియు గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్ వైద్య సిబ్బంది, జయ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, స్థానిక మహిళా సంఘాలు, మరియు సమాజ ప్రతినిధులు విస్తృతంగా పాల్గొన్నారు. వైద్యుల అభిప్రాయాలు డాక్టర్ దుర్గ జి రావు మాట్లాడుతూ:"ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండటం సమాజ అభివృద్ధికి పునాది. మహిళలు సమయానికి సరైన సమాచారాన్ని పొందడం ద్వారా తల్లితనం దిశగా ధైర్యంగా ముందుకు సాగగలరు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఆ అవగాహన కల్పించడం మా ప్రధాన ఉద్దేశ్యం."డాక్టర్ జలగం కావ్యరావు మాట్లాడుతూ:"ఫెర్టిలిటీ అనేది కేవలం వైద్య అంశం మాత్రమే కాదు - ఇది కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన విషయం. మహిళలు మరియు యువత ఫెర్టిలిటీ ఆరోగ్యంపై మాట్లాడేందుకు, సమయానుకూల సలహా పొందేందుకు ప్రోత్సాహం కల్పించడం అవసరం. ఈ అవగాహన ద్వారా అనేక కుటుంబాలు సకాలంలో సహాయం పొందగలవు."ఈ కార్యక్రమం భవిష్యత్‌లో మరిన్ని ప్రాంతాల్లో కూడా నిర్వహించి సమాజానికి ఉపయోగపడేలా చర్యలు చేపట్టనున్నారు.

## సంఘటితమై హక్కులను సాధిద్దాం

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

జులై 26, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
రిజర్వేషన్ డే సందర్భంగా తెలంగాణ బీసీ మహాసేన కన్వీనర్ క్రాంతి కుమార్, కో కన్వీనర్ వీరు ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ..బీసీ లకు కాంగ్రెస్ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీ నీ సాధించేందుకు అన్ని సంఘాలు కలిసి రావాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కలిసికొట్లాడుదామని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమ తరహా పోరాటం చేద్దాం , బీసీ ల రిజర్వేషన్ల సాధన కోసం కలిసి వచ్చే సంఘాలను, పార్టీలను కలుపుకొని పోరాడుదాం, బీసీ ల వాదాన్ని వ్యాప్తి చేద్దాం అని అన్నారు. ఈ రోజు అన్ని రంగాల కు చెందిన 42 మంది బీసీ ప్రముఖుల తో రిజర్వేషన్ డే రోజున బీసీ ల 42 శాతం రిజర్వేషన్ కోసం దీక్ష చేయడం బీసీ ఉద్యమంలో ఒక మైలురాయి, బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని, దాని ఆవశ్యకతను బీసీ సమాజానికి వివరించి ఉద్యమాన్ని ఉధృతం చేద్దాం అని అన్నారు.

# వరంగల్ సమగ్రా భివృద్ధికి ప్రత్యేక చర్యలు

**వచ్చేనెల 15లోగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలి**

**అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు తక్షణమే ఐదు లక్షలు**

**రూ,417 లక్షల కోట్లతో వరంగల్ లో అండర్ డ్రైనేజీ**

**భద్రకాళీ ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ ,వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి**



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వచ్చే నెల 15వ తేదీలోగా కేటాయించాలని, ఇందుకు అర్హులైన లబ్దిదారుల ఎంపికను వెంటనే చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తిచేసుకోవడానికి ప్రభుత్వమే లబ్దిదారులకు 5 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని ప్రకటించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారనేది ముఖ్యం కాదని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వడమే ప్రధానమన్నారు. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్నాకూడా వాటిని పరిశీలించాలని కలెక్టర్లకు సూచించారు. శ్రావణ మాసం మొదలైన నేపథ్యంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు కూడా ఉంటాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, సమస్యల పరిష్కారానికి హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్యాలయంలో త్వరలో ఒక టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తామని తెలపారు. ముఖ్యమంత్రి రేవంత్ సూచనల ప్రకారం శాసనసభ్యులను భాగస్వామ్యం చేసి ప్రతి మండలంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఇందుకు సంబంధించిన ప్రణాళికను రూపొందించుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం వరంగల్ నగర అభివృద్ధిపై పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వరంగల్ విమానాశ్రయం, మెగా టెక్స్‌టైల్ పార్క్, భద్రకాళి దేవస్థానం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్‌రింగ్ రోడ్డు, రైల్వే తదితర అంశాలపై సమీక్షి ంచారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్ని సంకల్పంతో పనిచేస్తున్నామని గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డి.పి.ఆర్. టెండర్, పనులు ప్రారంభించడానికి, పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని రెండు రోజుల క్రితం 205 కోట్ల రూపాయిలను విడుదల చేయడం జరిగిందని ఈ భూ సేకరణకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు సంబంధించి అక్కడ రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఆర్ !! ఆర్ ప్యాకేజీ కింద 1398 మంది లబ్దిదారులను గుర్తించి 863 ప్లాట్‌లు కేటాయించడం జరిగిందని తెలపారు. ఈ కాలనీకి సంబంధించి సెప్టెంబర్ నెలాఖరు నాటికి మౌలికసదుపాయాల కల్పన పూర్తికావాలని ఆదేశించారు. అలాగే మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ. 4170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని సూచించారు.

**భద్రకాళి ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

భద్రకాళి ఆలయ మాడవీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం , విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చేవిధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల పర్యవేక్షణకు తానే స్వయంగా వస్తానని చెప్పారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జి తో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయిక్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, , కె.నాగరాజు, గండ్ర సత్యనారాయణ, నాయని రాజేందర్, శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య,అంజిరెడ్డి, బండ ప్రకాష్, వరంగల్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కలెక్టర్లు, ఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంసీహెచ్‌ను సందర్శించిన కలెక్టర్ దంపతులు

**- పసివాణ్ణి లాలించిన కలెక్టర్ సతీమణి**

**- భావోద్వేగానికి గురైన కలెక్టర్ దంపతులు**

**- మానవత్వంగా వ్యవహరించాలని హతవు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కళ్ళు తెరవని పసిబిడ్డను మానవత్వం, కనికరంలేని ఓ తల్లి వదిలి వెళ్ళిపోతే విషయం తెలిసిన ఓఅమ్మ మనసు ఆబిడ్డ పైకి లాగింది...బిడ్డ ఆరోగ్యం ఎలాఉందో... ఒక్కసారి ఆ బిడ్డను చూడాలని... ఒక్కసారి తన వొడిలోకి తీసుకోవాలని అనుకున్నది ఆ అమ్మ ఆ అమ్మ మరెవరో కాదు.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సతీమణి డాక్టర్ సయ్యద్ అమ్రిన్. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలంలోని కిలాశాపూర్ గ్రామంలో 9రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన నవజాత మగశిశువు ప్రస్తుతం మహిళా శిశు ఆరోగ్య కేంద్రంలో వైద్య పర్యవేక్షణలో ఉన్న విషయం తెలిసిందే...శుక్రవారంరాత్రి ఆ పసిబిడ్డ ను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసీహెచ్‌ను సందర్శించారు.ఆ బిడ్డ ను చూడాలని ఆనాడే.. కలెక్టర్ దంపతులు అనుకున్నప్పటికి.... అప్పుడే పుట్టిన బిడ్డ అందులోను.. ఎలాంటి కనీస వైద్యంఅందని ఆ బిడ్డకి ఇన్ఫెక్షన్‌లు సోకే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మెరుగైన వైద్యం అందిన తరువాత శుక్రవారం రాత్రి బిడ్డను చూడటానికి కలెక్టర్ దంపతులు ఎంసీహెచ్‌కి వచ్చారు.ముందుగా శిశువును కలెక్టర్ సతీమణి కాసేపు తన వొడిలోకి తీసుకోని లాలించింది. తాను కూడా ఒక చిన్నారికి తల్లి కదా.. పసిబిడ్డకి తల్లి అవసరం ఎంత అవసరమో తెలుసుకొని... బావోద్వేగానికి లోనఅయ్యింది. ఎంతో ముద్దుగా ఉన్న ఆబిడ్డను చూసి.. ఓపక్క సంతోషంతో మరోపక్క బాధతోనే బిడ్డకు తానే స్వయంగా అమ్మగా పాలు తాపించింది. బిడ్డలు దేవుడు ఇచ్చే వరమని, అలాంటి బిడ్డలను అనాథగా వదిలి వెళ్లిపోవడం చాలా బాధాకరమన్నారు.అనంతరం శిశువు ఆరోగ్య పరిస్థితి, చికిత్సపరమైన వివరాలను డాక్టర్లు, వైద్యసిబ్బందితో కలెక్టర్ దంపతులు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను రహస్యంగా వదిలే అవసరం ఉంటే ఉయాలలో వదిలి వెళ్లాలని వారి వివరాలను గోప్యంగా పెట్టడం జరుగుతుందని, అంతేగాని ఎక్కడ పడితే అక్కడ పసి బిడ్డలను వదలడం సమంజసం కాదన్నారు. ప్రతీజీవికి జీవించే హక్కు ఉంటుందని, పిల్లలు అవసరం లేనివాళ్ళు నవజాత శిశువులని ఊయలలో వదిలేయలని అధికారులు అక్కున చేర్చుకొని ప్రభుత్వం వారికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుందన్నారు.అలాగే, ఎవరికైనా పిల్లల్ని అప్పగించాల్సిన పరిస్థితి ఉంటే చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డీసీపీయు)ని సంప్రదించవచ్చని, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 లేదా చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను అనుసరించవచ్చని తెలిపారు.పిల్లలను అనధికారికంగా దత్తత ఇవ్వడం/తీసుకోవడం జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం -2015 ప్రకారం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై గరిష్టంగా 3సంవత్సరాల జైలుశిక్ష లేదా ఒకలక్ష జరిమాన విధించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ డి. ఫ్లోరెన్స్, డా.యశ్వంత్ పెడియాట్రిషన్, నీలిమ నర్సింగ్ ఆఫీసర్ (ఎంసీహెచ్), డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డీసీపీఓ) రవికాంత్, చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రవికుమార్, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు చదివితేనే ఉజ్వల భవిష్యత్

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, జూలై 26 ప్రభాతవార్త :

విద్యార్థులు బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు.శనివారం పెంబర్తిలోని మహాత్మ జ్యోతిరావు పూలె బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరును పరిశీలించి ఎంతమంది హాజరయ్యారు, ఎంత మంది లీవ్‌లో ఉన్నారని చూసి అనంతరం కిచెన్‌లో ఉండే వంట సరుకులను పరిశీలించారు.గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలని, కిచెన్‌ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వంటకి ఉపయోగించే ప్రతీ వస్తువుని ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలన్నారు.అనంతరం 10వ తరగతి విద్యార్థుల వద్దకు కలెక్టర్‌వెళ్లి వారి అభ్యాసన సామర్థ్యలను పరీక్షించారు.ఎవరికి ఏ సబ్జెక్ట్ అంటే ఇష్టం, ఏది కాస్త ఇబ్బందిగా అనిపిస్తుందని ప్రతీ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు మరింత ఎక్కువ సమయం కేటాయించి ఏ సబ్జెక్ట్‌లో వెనుకపడి ఉన్నారో తెలుసుకొని అందుకు అనుగుణంగా ప్రత్యేక తరగతులని నిర్వహించాలని ప్రిన్సిపాల్ లలిత కు కలెక్టర్ సూచించారు.బాగా చదువుకుంటేనే కేరిర్ బాగుంటదని, ఒకరి మీద ఆధారపడాలిసిన అవసరం రాదని మీ తల్లిదండ్రులకు ఏ కష్టం లేకుండా చూసుకునే స్థాయికి ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, మహాత్మా జ్యోతి రావు పూలె పాఠశాల/ కళాశాల డిసిఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.